RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




2-10-2025(గురువారం)విజయదశమి సందర్భంగా తెలంగాణ పత్రిక కార్యాలయానికి సెలవు 3-10-2025(శుక్రవారం)సంచిక వెలువడదు. పునః దర్శనం 4-10-2025 శనివారం

:ఇట్లు / తెలంగాణ పత్రిక యాజమాన్యం

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :153 గురువారం , అక్టోబర్ 02, 2025, పేజీలు -20 వెల :5/-




## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3,98,982 మంది

### – తుది ఓటరు జాబితా విడుదల

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కు సంబంధించి తుది ఓటర్ల జాబితాను మంగళవారం ప్రకటించారు. మొత్తం ఓటర్లు 3,98,982 మంది ఉన్నారని పేర్కొన్నారు. సెప్టెంబరు 17 రాత్రి వరకు కొత్తగా ఓటు నమోదుకు 6,563 దరఖాస్తులు, తొలగింపు కోసం 361, సవరణ కోసం 2,298 దరఖాస్తులు వచ్చాయి. సవరించిన జాబితాలో 2,07,367 మంది పురుషులు, 1,91,590 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. లింగ నిష్పత్తి ప్రతి వెయ్యిమంది పురుషులకు 924 మహిళలుగా ఉంది. 1891 – మిగతా2లో

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కాళేశ్వరం ప్రాజెక్ట్ పై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజిలను మరమత్తు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో పునరుద్ధరణ డిజైన్ల కోసం టెండర్లకు ఆహ్వానం పలికింది. NDSA కమిటీ దర్యాప్తు ఆధారంగా రిహాబిలిటేషన్, రిపోర్టేషన్ డిజైన్లు చేయనుంది. డిజైన్ల కోసం అక్టోబర్ 15 మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు విధించింది. కాగా అసెంబ్లీ ఎన్నికల ముందు మేడిగడ్డ బ్యారేజి కుంగిన సంగతి తెలిసిందే.




**సీబీఐ చేతిలో..**

కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ సర్కార్ విచారణకు ఒక కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇటీవల విచారణ ముగించిన ఘోష్ కమిషన్.. ప్రభుత్వానికి దాదాపు 600 పేజీలతో అందించింది. కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో చర్చకు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. నివేదిక ఆధారంగా కాళేశ్వరం స్కామ్ పై విచారణను సీబీఐ అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కేసు విచారణను టేకప్ చేసిన సీబీఐ.. విచారణను ప్రారంభించింది. ఈ కేసులో విచారణలో భాగంగా FIR నమోదు చేసిన సీబీఐ.. త్వరలో కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేంద్రతో సహా అధికారులను విచారిస్తుందనే వార్తలు వస్తున్నాయి. దీనిపై ఇంకా ఎక్కడ సీబీఐ అధికారిక ప్రకటన చేయలేదు.

## మందుబాబులకు షాక్

### పండగ రోజే మద్యం దుకాణాలు బంద్..




(తెలంగాణ పత్రికప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగలో ఓ ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. గాంధీ జయంతి రోజే (అక్టోబర్ 2న) దసరా పండగ వచ్చింది. అయితే, ఇందులో స్పెషల్ ఏముంది అనుకుంటున్నారు. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర – మిగతా2లో

## ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణం




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నాడు మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు ఎంపీ ఈటల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్టుకు వెళ్తానని ఈటల రాజేందర్ అనటం తప్పన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ చిత్తశుద్ధికి ఈటల వ్యాఖ్యలు నిదర్శనమన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరమైతే సొంత పార్టీ బీజేపీతో ఈటల కొట్లాడాలని అన్నారు. ఈటల ఫైటర్ అయి ఉండి.. గౌరవం తగ్గించుకునే విధంగా మాట్లాడారని విమర్శించారు. ఉద్యమకారుడు, బీసీ బిడ్డ ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణమన్నారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు స్వాగతిస్తారని.. కానీ ఈటల మాత్రం ఎన్నికల తర్వాత కోర్టుకు వెళ్తానంటున్నారని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్లిన వారు సీఎం రేవంత్ రెడ్డికి – మిగతా2లో

## రేపు కొండారెడ్డిపల్లిలో సిఎం దసరా వేడుకలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లికి నేడు వెళ్లనున్నారు. దసరా పండుగ సందర్భంగా ఆయన సొంత నియోజకవర్గం కొండగల్‌లో పర్యటించనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లికి నేడు వెళ్లనున్నారు. దసరా పండుగ సందర్భంగా ఆయన సొంత నియోజకవర్గం కొండగల్‌లో పర్యటించనున్నారు. గురువారం ఉదయం మహాత్మగాంధీ జయంతి సందర్భంగా నగరంలోని బాపూ ఘాట్‌లో ముందుగా సిఎం రేవంత్ నివాళు లర్పిస్తారు. అనంతరం కొండారెడ్డిపల్లికి బయలుదేరి అక్కడ గ్రామస్థులతో కలిసి దసరా పండుగను జరుపుకుంటారు. – మిగతా2లో

## పైరసీపై యుద్ధం..

### ఐబొమ్మ సంచలన ప్రకటన




(తెలంగాణ పత్రిక ప్రతినిధి)సినిమాలు, ఒటిటి పైరసీ కేసులో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేస్తున్నారు. తాజాగా థియేటర్‌లో రికార్డ్ చేసే వారితో పాటు.. సర్వర్లు హ్యాక్ చేస్తున్న ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తులో ఐబొమ్మ వెబ్‌సైట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు దాని నిర్వాహకులు పోలీసులకు సవాల్ విసిరారు. దానిని ఛాలెంజింగ్‌గా తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు ఆ వెబ్‌సైట్ – మిగతా2లో

## కెసిఆర్ దసరా శుభాకాంక్షలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురాలతో పాటు, దేవీ శరన్నవరాత్రుల దుర్గమ్మ పూజల పర్వదినాలకు కొనసాగింపుగా విజయ దశమిగా జరుపుకునే దసరా పండుగకు తెలంగాణ ప్రజా జీవనం తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురాలతో పాటు, దేవీ శరన్నవరాత్రుల దుర్గమ్మ పూజల పర్వదినాలకు కొనసాగింపుగా విజయ దశమిగా జరుపుకునే దసరా పండుగకు తెలంగాణ ప్రజా జీవనంలో – మిగతా2లో

## రేవంత్ సర్కారులో డీఏ అంటే.. డోంట్ ఆస్క్

- రేవంత్ రెడ్డి మోసం చేయని వర్గం లేదు..
- అధికారంలోకి రాగానే ఓల్డ్ పెన్షన్ స్కీమ్..
- డీఏ అంటే డోంట్ ఆస్క్ అన్నట్టుగా మారింది..
- ఉత్తర దేశ రైతుకో నీతి, దక్షిణ దేశ రైతులకు మరో నీతా..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంచి తీపి కబురు చెబితే.. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉద్యోగులకు దసరాకు చేదు నింపిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. కావాలనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల్ని చిన్నచూపు చూస్తుందని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ డీఏ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఓల్డ్ డీఏ ఇస్తామన్నారు.. ఆరు నెలల్లోగా పీఆర్సీ ఇస్తామన్నారన్నారు. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు.ఐదు డీఏలను పెండింగ్‌లో పెట్టిన ఘనత దేశంలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని హరీష్ రావు ఎద్దేవా చేశారు. నెలకు – మిగతా2లో

## మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదన్న డీజీపీ



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి (%ఐవశ్రీఖఅస్త్రుఖు ఱ+ూ రాష్ట్రఱఅఝుఎష్త్రుఖతీ =వఎఎఎ%) ఈరోజు (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు – మిగతా2లో

## ఐదేళ్లూ నేనే... సిద్ధరామయ్య నోట మళ్లీ అదేమాట



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కర్ణాటకలో నాయకత్వంపై చర్చ కొనసాగుతోంది. అయితే ఐదేళ్ల పదవీకాలానికి తానే సీఎంగా కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నట్టు కుణిగల్ ఎమ్మెల్యే సహా పలువురు కాంగ్రెస్ నేతలు ఇటీవల డిమాండ్ చేశారు. దీనిపై మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన సీఎంను మీడియా అడిగినప్పుడు తానే ఐదేళ్లు సీఎంగా ఉంటానని చెప్పారు. – మిగతా2లో



## అమెరికా షట్ డౌన్..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) టారిఫ్‌లను విదిస్తూ ఆనందం పొందుతున్న అమెరికాలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బడ్జెట్‌కు ఆమోదం తెలపకపోవడంతో అమెరికా ప్రభుత్వం పూర్తిగా షట్ డౌన్ – మిగతా2లో

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..

### 57 నూతన కేంద్రీయ విద్యాలయాలకు ఆమోదం..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ. 5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. – మిగతా2లో

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3,98,982 మంది

**-మొదటి పేజీ తరువాయి:** సెప్టెంబరు 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉండగా సవరణల తర్వాత 6,976 మంది ఓటర్లను కొత్తగా చేర్చారు. 663 పేర్లు తొలగించారు. పురుషులు 3,415, మహిళలు 3,561 కొత్తగా చేర్చారు. తొలగించిన ఓట్లలో పురుషులు 336 మంది, మహిళలు 327 మంది ఉన్నారు. నియోజకవర్గంలో ఉప ఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బీఎల్ఓలు 407 మంది, సూపర్‌వైజర్లు 38 మంది ఉన్నారు.

## రేపు కొండారెడ్డిపల్లిలో సిఎం దసరా వేడుకలు

**-మొదటి పేజీ తరువాయి:** గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొడంగల్‌కు ఆయన చేరుకుంటారు. అక్కడ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో ముచ్చటించి రాత్రి అక్కడే బస చేస్తారు. శుక్రవారం ఉదయం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి నియోజవకర్గ ప్రజలు, కేడర్‌తో మమేకం కానున్నారు. స్థానిక సంస్థల వేళ వ్యవహారించాల్సిన తీరుపై సిఎం కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వానికి దిశానిర్దేశం చేసే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది.

## పైరసీపై యుద్ధం.. ఐబొమ్మ సంచలన ప్రకటన..

**-మొదటి పేజీ తరువాయి:** ఆ వెబ్‌సైట్ కోసం పని చేస్తున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ఐబొమ్మకు ఏజెంట్లు ఉన్న గుర్తించారు. – కెసిఆర్ దసరా శుభాకాంక్షలు ఈ నేపథ్యంలో ఈ క్రమంలో ఆ పైరసీ వెబ్‌సైట్ తెలుగులో ఓ ప్రకటనను వెలువరించింది. సినిమాలకు అనవసర బడ్జెట్ పెట్టి దాని రికవరీ ప్రేక్షకులపై రుద్దుతున్నారని ఐబొమ్మ ప్రకటనలో పేర్కొంది. దీని వల్ల చివరికి సాధారణ ప్రేక్షకుడు, ముఖ్యంగా మధ్య తరగతివాడే బాధపడుతున్నాడని తెలిపింది. కెమెరాల సాయంతో థియేటర్‌లో మూవీలను రికార్డు చేసి ప్రింట్స్ విడుదల చేస్తున్న వెబ్‌సైట్లపై దృష్టి పెట్టాలని సూచించింది. తాము ఏ దేశంలో ఉన్న భారత దేశం, అందులోనూ తెలుగు వారి గురించి ఆలోచిస్తామంటూ చెప్పింది.

## కెసిఆర్ దసరా శుభాకాంక్షలు

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ ప్రజా జీవనం తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురాలతో పాటు, దేవీ శరన్నవరాత్రుల దుర్గమ్మ పూజల పర్వదినాలకు కొనసాగింపుగా విజయ దశమిగా జరుపుకునే దసరా పండుగకు తెలంగాణ ప్రజా జీవనంలో ప్రత్యేక స్థానం ఉన్నదని కేసీఆర్ అన్నారు.దసరా పండుగ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యధీక్షులను అపజయాల నుంచి విజయాల దిశగా నడిపిస్తూ, ఏనాటికైనా ధర్మానిదే విజయమనే స్ఫూర్తిని దసరా పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దసరా పండుగ విశిష్టతను గౌరవిస్తూ, జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, తమ బిఆర్ఎస్ ప్రభుత్వంగతంలో ప్రకటించిందని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో బతుకమ్మతో పాటు విజయ దశమి స్ఫూర్తి ఇమిడి ఉన్నదని, అదే స్ఫూర్తితో పదేండ్ల పాలనలో ప్రజలను ప్రగతి విజయాల దిశగా నడిపించామన్నారు.ఓటమి నుంచి రాష్ట్ర ప్రజల జీవితాలు గెలుపు దిశగా పయనించాలని కేసీఆర్ ఆకాంక్షించారు. తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుని, నిత్య శుభాలతో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా దీవించాలని దుర్గా మాతను కేసీఆర్ ప్రార్థించారు.

## ఐదేళ్లూ నేనే... సిద్ధరామయ్య నోట మళ్లీ అదేమాట

**-మొదటి పేజీ తరువాయి:** 'వచ్చే ఏడాది కూడా మైసూరులో పుష్పార్చన చేస్తాననే నమ్మకం ఉంది. అయితే, పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటాను' అని సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాయకత్వ సమస్య పార్టీని ఇరకాటంలో పెడుతూనే ఉంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూడా సిద్ధరామయ్య-డీకే శివకుమార్‌ల మధ్య చెరో రెండున్నరేళ్లు పాలన చేపట్టేందుకు రహస్య ఒప్పందం కుదిరిందనే ఊహాగానాలు వెలువడ్డాయి. సిద్ధరామయ్య త్వరలో రెండున్నరేళ్ల పాలన పూర్తి చేసుకోనున్నారు. దీంతో కొద్దిరోజులుగా నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. డీకే శివకుమార్ సైతం సీఎం కావాలనే అభిప్రాయాన్ని పరోక్షంగా తెలియజేస్తున్నారు. సీఎం కావాలని ప్రతి ఒక్కరికీ ఉండటం సహజమేనని, కాంగ్రెస్‌లో పుట్టి పెరిగిన తాను పార్టీకే తన జీవితాన్ని అంకితం చేస్తానని డీకే చెబుతున్నారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

**-మొదటి పేజీ తరువాయి:** ఆంధ్రప్రదేశ్‌లో..1.ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, 2.కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, 3.శ్రీకాకుళం జిల్లాలోని పలాస, 4.రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో.. 1.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం(యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్) 2.ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం) 3.జగిత్యాల జిల్లా – రూరల్ మండలం చెల్గల్ 4.వనపర్తి జిల్లా – నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాల్వటికలను కలిగి ఉంటాయి.

## మందుబాబులకు షాక్.. పండగ రోజే మద్యం దుకాణాలు బంద్..

**-మొదటి పేజీ తరువాయి:**గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే, రేపటి కోసం కొంతమంది ఇప్పటి నుంచే షాపుల ముందు బారులు తీరుతున్నారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసిపోతున్నాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. ఈ మేరకు రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు. ఎంతో ఓపిగ్గా గంటల తరబడి మరీ నిలబడి మందు కోసం వెయిట్ చేస్తున్నారు.

## ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణం: కవిత

**-మొదటి పేజీ తరువాయి:** బీసీ రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్లిన వారు సీఎం రేవంత్ రెడ్డికి దగ్గర వ్యక్తులంటూ వ్యాఖ్యలు చేశారు. బీసీలకు రాజకీయంగా అవకాశం వస్తుంటే కోర్టుకు పోతామని ఈటల ఎలా అంటారని ప్రశ్నించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్‌ను బీజేపీ పాస్ చేపించాలని డిమాండ్ చేశారు కవిత. బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు మోదీని కలవాలన్నారు. రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లును పాస్ చేయించాలని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడక అని విమర్శలు గుప్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా లేని గ్రామాలను ఆయా వర్గాలకు రిజర్వ్ చేశారన్నారు. రిజర్వేషన్ల ఖరారులో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేశామంటున్న రేవంత్.. రిజర్వేషన్ల కేటాయింపులో వర్గీకరణ పాటించలేదని ఫైర్ అయ్యారు. ఎస్సీల్లో మాదిగలకు ఎన్ని సీట్లు కేటాయించారో ఎందుకు చెప్పలేదని నిలదీశారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణనను బయట పెట్టాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. మాకు అదే ముఖ్యం.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు కవిత. ఉప ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్ద తేడా ఏమీ ఉండదని తెలిపారు. జాగృతి టార్గెట్ బీసీ రిజర్వేషన్లు సాధించటమే అని.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాదని స్పష్టం చేశారు. 8వ తేదీన కోర్టు తీర్పును బట్టి స్థానిక సంస్థల ఎన్నికలపై తమ స్టాండ్ చెప్తామన్నారు. పోటీ చేసే అంశంపై తమ నాయకులతో చర్చించి నిర్ణయిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మంచిదే అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ సీరియస్‌గా ఫైట్ చేయాలని కవిత సూచించారు.

## రేవంత్ సర్కారులో డీఏ అంటే.. డోంట్ ఆస్క్

**-మొదటి పేజీ తరువాయి:** నెలకు రూ. 750 కోట్ల ఏరియల్స్ క్లియర్ చేస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. పోలీసులకు రావాల్సిన అలవెన్స్ కూడా రావడం లేదని, కనీసం పెట్రోల్ అలవెన్స్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులకు కొత్త వెహికిల్స్ ఇచ్చారని గుర్తు చేశారు. రూ. 12 వేల హోం గార్డ్స్ జీతాన్ని రూ.29 వేలకు కేసీఆర్ పెంచితే, సీఎం రేవంత్ 75 రూపాయలు పెంచారని విమర్శించారు. పోలీసుల సరెండర్ లీవ్స్ బడ్జెట్ కూడా రావడం లేదని పేర్కొన్నారు. ఇప్పుడున్న సీపీఎస్ స్థానంలో తాము అధికారంలోకి రాగానే ఓల్డ్ పెన్షన్ స్కీమ్ తెస్తామని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మోసం చేయని వర్గం లేదు.. రెండేళ్లు గడించింది ఎక్కడ ఓపీఎస్ అని హరీష్ రావు నిలదీశారు. ఉద్యోగుల జీతాలు నుంచి రూ.5500 కోట్లు కాంట్రిబ్యూషన్ పెన్షన్ డబ్బులు దారి మళ్లించారని ఆరోపించారు. రాష్ట్రంలో లక్షపైగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా జీతాలు రావడం లేదని తెలిపారు. చివరికి రేషన్ డీలర్లు కూడా 3వ తేదీ నుంచి బంద్ చేస్తామంటున్నారని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ రావడం లేదని బంద్ పెడతామన్నారు డాక్టర్లు. సీఎం రేవంత్ రెడ్డి మోసం చేయని వర్గం లేదు రాష్ట్రంలో అని మండిపడ్డారు. కమిషన్లు మాత్రం దంచి వసూల్ చేసుకుంటున్నారని ఆరోపించారు. కమిషన్ల వసూళ్లలో రిబేట్ లేదు, కాన్సిషన్ ఏ మాత్రం లేదని వ్యాఖ్యానించారు. డీఏ అంటే డోంట్ ఆస్క్ అన్నట్టుగా మారింది.. ఉద్యోగ సంఘాల నాయకులను ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని హరీష్ రావు చెప్పుకొచ్చారు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గర పడ్డదన్నారు. డీఏ అంటే డియర్నెస్ అలవెన్స్.. కానీ రేవంత్ సర్కారులో డోంట్ ఆస్క్ అన్నట్టుగా మారిందని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఐదు డీఏలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ పీఆర్సీలను ప్రకటించాలన్నారు. సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ తీసుకురావాలని హరీష్ రావు పేర్కొన్నారు. ఉత్తర దేశ రైతుకో నీతి, దక్షిణ దేశ రైతులకు మరో నీతా.. 'ఉద్యోగులకు హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలి. కేంద్రం గోధుమల మద్దతు ధర పెంచింది. కేంద్రం దక్షిణ భారతదేశం పట్ల వివక్ష చూపుతుంది. గోధుమల మద్దతు ధర రూ.165 పెంచి రూ.2585గా నిర్ణయించారు. వరికి రూ.69 పెంచి రూ.2369 మద్దతు ధర చేశారు. ఉత్తర భారత దేశ రైతుకో నీతి, దక్షిణ దేశ రైతులకు మరో నీతా. గోధుమలకు సమానంగా వరి మద్దతు ధర పెంచాలి. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. బీజేపీ ప్రభుత్వ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తుంది' అని హరీష్ రావు ధ్వజమెత్తారు.

## మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదన్న డీజీపీ

**-మొదటి పేజీ తరువాయి:** ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు.. ఆ భయం వద్దు.. మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నప్పుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని చెప్పారు. పూర్తి సహకారం... సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ – విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. 'మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం' అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

## అమెరికా షట్ డౌన్..



**-మొదటి పేజీ తరువాయి:** టారిఫ్‌లను విదిస్తూ ఆనందం పొందుతున్న అమెరికాలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బడ్జెట్‌కు ఆమోదం తెలపకపోవడంతో అమెరికా ప్రభుత్వం పూర్తిగా షట్ డౌన్ అయింది. రిపబ్లికన్స్, డెమోక్రాట్స్ వేర్వేరు బడ్జెట్ ప్రతిపాదనలు చేయడంతో కాంగ్రెస్‌లో వ్యయ ప్రామాణిక బిల్లు ఆమోదం పొందలేదు. దీంతో అక్టోబర్ 1 అర్ధరాత్రి నుంచి ఫెడరల్ ప్రభుత్వానికి నిధుల సరఫరా ఆగిపోయింది. దీంతో అనేక విభాగాలు, కార్యాలయాలు తమ కార్యకలాపాలను నిలిపివేయాల్సి వచ్చింది. ముఖ్యంగా లో సుమారు 11,000 మంది ఉద్యోగులను ఫర్లో చేయాల్సి వస్తుంది, అయితే అత్యవసర విమాన నియంత్రణ కార్యకలాపాలు మాత్రం కొనసాగుతాయి. అదే విధంగా హెల్త్ – హ్యూమన్ సర్వీసెస్ ఏజెన్సీలలో దాదాపు 41% మంది ఉద్యోగులు పనికి దూరం కానున్నారు. ఈ షట్‌డౌన్ ప్రభావంతో ప్రజారోగ్యం, విమాన రవాణా, సామాన్య ప్రభుత్వ సేవల్లో అంతరాయం కలుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే రక్షణ, పోలీస్, అత్యవసర వైద్య సేవలు వంటి కీలక విభాగాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. కానీ ఉద్యోగులకు జీతాలు లేకుండానే పని చేయాల్సిన పరిస్థితి రావొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన వందల సేవలు నిలిచిపోవడంతో సాధారణ పౌరులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. కాంగ్రెస్‌లో చర్చలు కొనసాగుతున్నప్పటికీ, బడ్జెట్ ఆమోదం ఎప్పటికి జరుగుతుందనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ఏడేళ్ల తర్వాత.. కాంగ్రెస్, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బడ్జెట్ ప్రతిష్టంభనను తొలగించడంలో విఫలమవడంతో అమెరికా ప్రభుత్వం అధికారికంగా మూతపడింది. సెనేట్ డెమొక్రాట్లు నవంబర్ 21 వరకు ప్రభుత్వ నిధుల ప్రవాహాన్ని కొనసాగించే రిపబ్లికన్ స్టాప్‌గ్యాప్ చర్యను అడ్డుకున్నారు. దీంతో ఫెడరల్ ఏజెన్సీలు కార్యకలాపాలను మూసివేయడం ప్రారంభించాయి. రిపబ్లికన్లు అటాచ్ చేయడానికి నిరాకరించిన ఆరోగ్య సంరక్షణ సబ్సిడీల పొడిగింపు, మెడికైడ్ కోతలను వెనక్కి తీసుకోవాలని డెమొక్రాట్లు బిల్లులో డిమాండ్ చేశారు. ట్రంప్ మంగళవారం ఈ షట్‌డౌన్ కార్యక్రమాలు, ఉద్యోగాలపై "తిరిగి మార్చలేని" కోతలకు దారితీస్తుందని హెచ్చరించారు. "షట్‌డౌన్‌ల నుంచి చాలా మంచి రావచ్చు" అని ఆయన అన్నారు. రిపబ్లికన్లు తమ పార్టీని తొలగించిన బిల్లును ఆమోదించేలా బెదిరించడానికి ప్రయత్నిస్తున్నారని సెనేట్ డెమొక్రాటిక్ నాయకుడు చక్ షుమెర్ ఆరోపించారు. డెమొక్రాట్లు ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రభుత్వాన్ని తాకట్టు పెడుతున్నారని రిపబ్లికన్లు ఆరోపిస్తున్నారు. కాగా ఈ షట్?డౌన్? సుదీర్ఘ కాలం కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

వాంకిడి, అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించబడ్డాయి. "ఏమేమీ పువ్వొప్పునే గౌరమ్మ, ఏమేమీ కాయొప్పునే గౌరమ్మ" అనే పాటతో ప్రారంభమైన ఈ సంబరాలు, తొమ్మిది రోజుల పాటు మహిళల ఆధిపత్యంలో జరిగాయి. మంగళవారం ఇంద్ర నగర్, లక్ష్మీ నగర్, పెర్కవాడ, రాంనగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న బతుకమ్మ వద్ద పూజలు, నృత్యాలు, పాటలు నిర్వహించి, గ్రామస్తులు ఉత్సాహంగా సంబరాలు జరిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పల్లకిలు, నవరత్నాలతో



అలంకరించిన బతుకమ్మ చుట్టూ చక్రాలు వేసి, తెలంగాణ సాంస్కృతిక విలువలను ప్రతిబింబించారు. ఈ ఉత్సవం కేవలం ఒక ఆనంద కార్యక్రమం



కాకుండా, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ఒక ప్రాముఖ్యమైన సంస్కృతి అని, భవిష్యత్తులో ఈ ఉత్సవం మరింత ఘనంగా కొనసాగాలని, స్థానికులు చెప్పారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు 75వ జయంతి వేడుకలు

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)

అందరి ఆత్మబంధువు,బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు 75వ జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ సుల్తానాబాద్ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి వారి కుటుంబ సభ్యులతో స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింత కుంట విజయ రమణా రావు. ఈ కార్యక్రమంలో



బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు,జిల్లా గ్రంధాలయం చర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, బిరుదు



అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కు ఆసుపత్రి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1

ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కు ఈ రీజినల్ ఐ హాస్పిటల్. వరంగల్ ఆటోనగర్ రోడ్డు కాలేజీ యూనివర్సిటీకి ఎదురుగా 1992లో ప్రారంభించారు. చూసేందుకు మాస్ గా ఉన్న లోపల మాత్రం చాలా స్వీట్ గా ఉంటుంది. రోజు 300 నుంచి 500 వరకు OP ఉంటుంది. ప్రతినెల 2500 వరకు సర్జరీలు జరుగుతాయి. 4 యూనిట్లు పనిచేస్తాయి




సర్జరీ కోసం ఆయన వారికి ఉదయం 6:30 గంటల



కు టిఫిన్ 12:30కి లంచ్ 6:30కి డిన్నర్ అరటి పండు కోడిగుడ్డు ఇస్తారు.

# నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం

వాంకిడి ,అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నగర్, శివ కేశవ నగర్, శివాలయం కాలనీల్లో దుర్గా మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ బండే తుకారాం ఆసిఫాబాద్ బీజేపీ ఇంచార్జీ కొట్నాక విజయ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ , కాంగ్రెస్ యువనేత దీపక్ ముండే పలు



మండపాల వద్ద హాజరై మహిమ గల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదం



పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# (జమ్మి) ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక)

అక్టోబర్ 2న సాయంత్రం పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న (జమ్మి) సంబంధించి ఏర్పాట్లను బుధవారం మున్సిపల్, రెవిన్యూ పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ,అక్టోబర్ 2న సాయంత్రం జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల



మేరకు (జమ్మి) ఉత్సవాలకు సంబంధించి పురపాలక సంఘం ఆధ్వర్యంలో లైట్లు, సౌండ్స్ ఇతరత్రా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలందరూ సాయంత్రం జరిగే జమ్మి కార్యక్రమం లో పాల్గొనాలని ముందస్తుగా పట్టణ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గంగయ్య, తాసిల్దార్ రాజయ్య, ఎ.సి.పి.గజ్జి కృష్ణ, సీ.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ.లు లక్ష్మణరావు, నరేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండాపూర్ స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గతం ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి 01 అక్టోబర్ (తెలంగాణ పత్రిక) న్యూస్

.సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అంతరించిపోతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జోష్యం చెప్పారు. బుధవారం కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ బీర్ ఎస్ అభ్యర్థులు విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల ముందు కేసీఆర్ చెప్పినట్లుగా మోసపోతే గోషపడతా మని ఇప్పుడు అదే నిజమైందని ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ కు ఓటు వేయకపోతే ప్రజల్లో ఆందోళన మరియు కష్టాల్లో పడతారని ఎమ్మెల్యే తెలపడం జరిగినది. కెసిఆర్ చెప్పినట్టుగా అదిగో పులి ఇదిగో మేక అంటే సరిపోదు చేసి చూపించే సత్తా ఉండాలిగానీ ఆరు వాగ్దానాలు వచ్చి రెండు సంవత్సరాలు అయిపోయిన ఏ ఒక్క వాగ్దానం సరి చేయని కాంగ్రెస్ గవర్నమెంట్ ఏం పని చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజా పాలన పేరుతో అన్ని దోపిడీలు చేసుకుంటూ ముఖ్యమంత్రి చేస్తున్నవని దోపిడీ పద్ధతులని ఆయన





తెలిపారు. ఇలాగే అన్ని మండలాల్లో విఆర్ఓ చేరే పనిలో ఉన్నారని కార్యకర్తలందరూ ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాబా సాహెబ్ ఆశయానికి మరింత జీవం పోయాలి

- భంతే భరద్వాజ్ యశ్వంత్ మహారాజ్



వాంకిడి,అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ఖమాన గ్రామంలో జరిగిన బౌద్ధ ధమ్మ యాత్ర ప్రచార సభలో బౌద్ధ గురు బంతే భరద్వాజ్, మంచిర్యాల్‌కు చెందిన యశ్వంత్ మహారాజ్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు బౌద్ధ ధర్మం వైపు నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఎన్నో కష్టాలు భరించి జ్ఞాన సమాజాన్ని చూపించారని, ఆయన చూపిన దిశను మనం అనుసరిం చాలని అన్నారు. నేడు ప్రజలను అసత్యం వైపు మళ్లించే దుష్ట శక్తులను తిప్పి కొట్టి, జ్ఞాన మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, పాండుజి జాడే, గెడ హిరిషాన్, శేఖర్ ఉపాసకులు, శంకర్, రమాబాయి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.
- జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1



విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వ దినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీలు వెంకట రమణ, రఘు చందర్, రాములు,వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శత చండీ హెూమం లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1

జగిత్యాల పట్టణంలో గోవింద పల్లె నవదుర్గ పీఠక్షేత్రం సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా దుర్గాదేవి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి శతచండీ మహా పూర్ణాహుతి హవనము కార్యక్రమంలో హాజరైన జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం సతీమణి విజయలక్ష్మి, నవదుర్గ పీఠ క్షేత్రం సేవా సమితి సభ్యులు, మహిళలు, దీక్ష భవానీలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మద్యం, మాంసం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన వేలేరు ఎస్సై



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1

అక్టోబర్ 2న దసరా, గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో జాతిపిత గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాలని వేలేరు ఎస్సై అజ్మీరా సురేష్ ప్రజలకు సూచించారు.గాంధీ జయంతి సందర్భంగా మూగజీవాలను వధించడం, మాంసం, మద్యం అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారి గురించి తెలుస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## వరంగల్ సర్పంచ్ కావాలంటే కోతులను పట్టాల్సిందే



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక కొత్త చర్చ మొదలైంది. సర్పంచ్ కావాలనుకునే నాయకులు ఇప్పుడు అభివృద్ధి పనుల కంటే కోతుల బాధపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. పంట పొలాలు, ఇల్లు, పల్లెలు, గల్లీలో గుంపులుగా తిరుగుతున్న కోతులు. ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లడం, పంటలు నాశనం చేయడం చిన్నపిల్లలను వెంబడించడం వంటివి గ్రామాలో రోజువారి సమస్యలు గా మారాయి.

## మెడికల్ సీటు సాధించిన గురు మణికంఠ

**– అభినందించిన సూరంపల్లి, కోసూరి**



అక్టోబర్ 1 కొనిజర్ల(తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామ వాస్తవ్యులు పత్తి లాలయ్య కుమారుడు గురు మణికంఠ కు మెడికల్ ఫ్రీ సీటు సాధించాడు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొణిజర్ల మాజీ సర్పంచ్ మాజీ వైరా మార్కెట్ చైర్మన్ ప్రజెంట్ పార్లమెంట్ ఎల్ డి ఎం కన్వీనర్ సూరంపల్లి రామారావు. వైరా మాజీ ఆత్మ కమిటి చైర్మన్ కోసూరి శ్రీను. ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గుదె ఉపేందర్ రావు గురు మణికంఠ నీ మెడికల్ లో ఫ్రీ సీట్ రావడం వలన అభినందించడం జరిగింది

## దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక



దసరా పండుగ శుభ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నాం.చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంత మైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుంది' అని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో పండగ నిర్వహించు కోవాలని కోరారు.

## ట్రైన్ జనరల్ రిజర్వేషనకూ ఆధార్ తప్పనిసరి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1

ఇప్పటివరకు ట్రైను తత్కాల్ బుకింగ్ మాత్రమే ఉన్న ఆధార్ అథేంటికేషన్ రూల్ ఇవాల్టి నుంచి జనరల్ రిజర్వేషన్ కూ వర్తించనుంది. జనరల్ రిజర్వేషన్ ఓపెన్ అయిన తొలి 15 నిమిషాల వరకు ఈ రూల్ వర్తిస్తుంది. IRCTC వెబ్సైటు మొబైల్ యాప్ లోను ఇదే రోల్ ఉంటుంది. బ్రోకర్లు ఏజెంట్ల వల్ల సాధారణ ప్రయాణికులకు టికెట్లు అందడంలేదని ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే టికెట్ రిజర్వేషన్ కౌంటర్ లో మాత్రం ఆధర్ అవసరం లేదు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, అక్టోబర్ 1(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

## జీవితానికి తుది అంకం మరణమే కానీ కొందరి జీవితాలు మరణానంతరం కూడా ప్రశ్నార్థకమే ఎమ్ డి ఆర్ ఫౌండేషన్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

డబ్బు ఉన్నవారు సేవ చేయడం ఒక సాధారణ గుణం. కానీ డబ్బు ఉన్నా లేకపోయినా సేవ చేయాలనే మనసు ఉండటం అత్యున్నతమైన మహాగుణం.ఆ మహా గుణానికి నిజమైన ప్రతిరూపం మాదిరి పృథ్వీరాజ్. పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని మదర్ మేరీ ఓల్డ్ ఏజ్ హోంలో గత పది సంవత్సరాలుగా నివసిస్తున్న ఆర్యవైశ్య కులానికి చెందిన శివ అనే వృద్ధుడు మంగళవారం రాత్రి కన్నుమూశాడు. ఈ అంత్యక్రియలను MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ మరియు అధ్యక్షులు మధు స్వయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మధు మాట్లాడుతూ MDR ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 683 పైగా అనాథలకు



గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహి ంచగలిగాం. MDR ఫౌండేషన్ ఉన్నంతవరకు ఎవరు ఒంటరిగా, అనాథగా చనిపోరాదు అనే ధ్యేయంతో ముందుకు సాగుతున్నాం. ప్రతి ఒక్కరి జీవితానికి విలువ ఉంది. వృద్ధులు, అనాథలు చివరి శ్వాస విడిచిన తర్వాత కూడా గౌరవంతో వీడ్కోలు ఇవ్వడం మా బాధ్యత అని అన్నారు. అలాగే ఫౌండేషన్ కార్యక్రమాలకు



నిత్యం అండగా నిలుస్తున్న మాదిరి పృథ్వీరాజ్ మరియు ఆయన కుటుంబానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రాళ్లకత్వ గ్రామంలో అక్రమ క్రషర్స్ నిలిపివేయాలని హై కోర్టు ఉత్తర్వులు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామ పరిధి సర్వే నెంబర్ 286లో అక్రమంగా కొనసాగుతున్న క్రషర్ కార్యకలాపాలను తక్షణమే ఆపాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాళ్లకత్వ గ్రామ ప్రజలు ప్రత్యక్షంగా క్రషర్స్ యాజమాన్యానికి, స్థానిక జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ), ఎస్.ఐలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు జిన్నారం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలసి, హైకోర్టు ఉత్తర్వులను చట్టబద్ధంగా అమలు చేయాలని, వాటిని నిర్లక్ష్యం చేస్తే అక్రమంగా



కొనసాగిస్తున్న క్రషర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, హైకోర్టు ఆదేశాలను పాటించి వెంటనే అక్రమ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన



కార్యక్రమాలు,ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలు తలెత్తితే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని రాళ్లకత్వ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## వైభవోపేతంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు

**– శ్రీమతి.వి పూజిత జగదీశ్వర్ గౌడ్ మరియు శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగ సంబరాలు పిజేఆర్ స్టేడియం లో ఘనంగా జరిగింది..**

**–బతుకమ్మ పండుగ సంబరాలలో రామకార్యానికి ఉడత సహాయంల అన్నప్రసాద సేవను చేసుకునే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు, కాట్ల చంద్రశేఖర్ రెడ్డి..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 01, (తెలంగాణ పత్రిక)

సద్దులబతుకమ్మ పండుగ పర్వదిన శుభసందర్భంగా శేరిలింగంపల్లి పరిధిలోని చందానగర్ పి జె ఆర్ స్టేడియంలో శ్రీమతి.వి పూజిత జగదీశ్వర్ గౌడ్ మరియు శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు పిజేఆర్ స్టేడియంలో వైభవోపేతంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత, ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,సోషల్ మీడియా చైర్మన్ సమ రామ్మోహన్ రెడ్డి, ఆల్విన్ కాలనీ124 డివిజన్



కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునందన్ రెడ్డి, యాదగిరి గౌడ్, పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు వీ.జగదీశ్వర్ గౌడ్, మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అడపడుచు లందరు బతుకమ్మ ఆడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపలి నాయకులు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు విచ్చేసి బతుకమ్మ ఆడిన మహిళలందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. గతసవసరంల యీ ఈ సారి కూడా బతుకమ్మ పండుగ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించినా శ్రీమతి వీ, పూజిత జగదీశ్వర్ గౌడ్ గారికి మరియు శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ స్థాపకులు టీపీసీసీ శేర్లింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ వీ.జగదీశ్వర్ గౌడ్ గారికి దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ, బతుకమ్మ పండుగ సంబరాలలో రామకార్యానికి ఉడత సహాయంల అన్నప్రసాద సేవను చేసుకునే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు అలాగే నాకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ,కాట్ల చంద్రశేఖర్ రెడ్డి. శేరిలింగంపల్లి ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి : పులిగోళ్ల

కూకట్‌పల్లి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక)

దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల శుభాలు, సిరిసంపదలు సమకూరతాయని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి అల్లాపూర్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో కొలువైఉన్న దుర్గామాత మండపాలను బుధవారం ఆయన సందర్శించి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనన్నారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపా కటాక్షంతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు ఈ సందర్భంగా పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ ను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ కు చెందిన పలువురు బిజెపి నాయకులు, దసరా శరన్నవరాత్రి ఉత్సవ నిర్వాహకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నప్రసాద వితరణ

ఆత్మకూరు అక్టోబర్ 01, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూర్ మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో సాయిబాబా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కాగ భక్తులు బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారి పవన్ కుమార్ ఆచార్యులు భక్తులచే అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు సాయిబాబా స్మరణ గావించారు. అనంతరం భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గురువారం విజయదశమి పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు సాయిబాబా పల్లకి సేవ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తామని. పల్లకి సేవ అనంతరం బాబా సమాధి ఉత్సవం శమీ పూజ నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఉత్సవ సమితి తెలియజేశారు. విజయదశమి రోజున బాబా సన్నిధిలో వాహన పూజలు నిర్వహించబడునునని ఆలయ పూజారి పవన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బాధ్యులు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

- ఆరోగ్యకరమైన వాతావరణంలో సంతోషంగా ఉత్సవం జరుపుకోవాలి.
- గొడవలు, తగాదాలు పెట్టుకోరాదు.
- జూదం, బెట్టింగ్ లు, లాటరీలు నిర్వహించవద్దు.
- DJల ఏర్పాటుకు అనుమతిలేదు.
- మఠంపల్లి ఎస్ ఐ పి. బాబు

మఠంపల్లి, అక్టోబర్ 1(తెలంగాణ పత్రిక)

దసరా పర్వదినం సందర్భంగా పోలీస్ శాఖ తరపున మండల ప్రజలకు, పోలీసులు సిబ్బందికి మఠంపల్లి ఎస్ఐ పెద్దపంగు బాబు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయ దశమి ప్రజల జీవితాల్లో తేజస్సు, విజయాన్ని తేవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించు కునేవారు




సంతోషకరమైన వాతావరణంలో, ఆరోగ్యకరంగా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సవం నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మండల పోలీసులు శాఖ ప్రజలు నిర్వహించుకునే ఉత్సవానికి పటిష్ట భద్రత కల్పిస్తుంది, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు అని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని క్రీడా పోటీల విషయంలో క్రీడాస్థలం గొడవలు పెట్టుకోవదని కోరారు. లాటరీ, బెట్టింగ్‌లు నిర్వహించరాదని సూచించారు. జంతువులను హింసించే విధంగా పోటీలు పెట్టవద్దు, జూదం పోటీలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉన్నదని ఎవరికైనా ఉచితాలు, బహుమతులు, లోన్స్, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు ఉన్నాయంటే నమ్మి ఆన్లైన్ లో డబ్బులు చెల్లించవద్దని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం ఎటిఎం, క్రెడిట్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్ చేయాలి అంటే ఒ టి పి లు చెప్పవద్దు దీని వెనక సైబర్ మోసగాళ్ళు ఉన్నారని గుర్తించాలని అన్నారు.

# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 01, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో శ్రీమతి.వి పూజిత జగదీశ్వర్ గౌడ్, మరియు శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్, ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు పిజేఆర్ స్టేడియంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత, ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,సోషల్ మీడియా చైర్మన్ సమ రామ్మోహన్ రెడ్డి, ఆల్విన్ కాలనీ124 డివిజన్





కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, వురుటీ వెంకట్ రావు, మిరియాల రాఘవరావు, మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ డి, నాగేష్ నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు హయాజ్ హైమద్ ఖాన్, యువ నాయకులు మిర్యాల ప్రీతం, మరియు శేరిలింగంపల్లి మహిళా సోదరీమణులు, నాయకులు, ప్రజలు భారీగా సంఖ్యలో పాల్గొన్నారు..

# సైబర్ నేరాల పై అవగాహన కల్పించిన ఎస్సై వంశీకృష్ణ

గంగాధర అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక) :

సైబర్ జాగ్రూక్త దినోత్సవం సందర్భంగా గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ పంచాయతీలో బుధవారం సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ, ఇటీవల సైబర్ నేరాలు వేగంగా పెరిగిపోతున్నాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ముఖ్యంగా వాణిజ్య, పెట్టుబడి మోసాలు, నకిలీ రుణ యాప్స్, గుర్తింపు దొంగతనాలు, ఫేక్ డెలివరీలు, ఆన్లైన్ సేవల మోసాలు వంటి సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు.

**లోన్ పై మోసాలు**

ఎస్సై వంశీకృష్ణ 'లోన్ ఫ్రాడ్'ల గురించి ప్రత్యేకంగా




హెచ్చరికలు జారీ చేశారు. మోసగాళ్లు బ్యాంకు ప్రతినిధులుగా నటించి తక్కువ వడ్డీ రేట్లు, తక్షణ రుణ ఆమోదం వంటి అస్త్రాలతో ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. వారి లక్ష్యం వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం పొందడమేనని, ఆపై ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్ ఫీజుల పేరిట డబ్బు వసూలు చేసి రుణాలు ఇవ్వకుండా మోసం చేస్తారని వివరించారు.

**ప్రజలకు సూచించిన జాగ్రత్తలు**

రుణాల కోసం ఎప్పటికీ అధికారిక వెబ్‌సైట్లు లేదా యాప్‌లు మాత్రమే వాడాలి. ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు, ఓటిపి వంటి సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదు అని ముందుగా డబ్బు అడిగితే అది మోసానికి సంకేతంగా గుర్తించాలి. అనుమానాస్పద లింకులు, యాప్‌లు ఉపయోగించరాదు అని అన్నారు. మోసాలకు గురైతే వెంటనే www.cybercrime.gov.in లేదా 1930 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలి తెలిపారు. "డిజిటల్ ప్రపంచంలో మోసాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయులకు పీఆర్టీయూ అండ

- మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి రూ.లక్ష అందజేత

నంగునూరు, అక్టోబర్ 1(తెలంగాణ పత్రిక):

ఉపాధ్యాయులకు పీఆర్టీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందని పీఆర్టీయూరాష్ట్ర నాయకుడు, పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసిన వంగ మహేందర్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోహెడ మండలం వర్కోలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న అన్నాడి లక్ష్మారెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు.లక్ష్మారెడ్డి సతీమణికి కుటుంబ సభ్యుల సమక్షంలో పీఆర్టీయూ సంక్షేమ నిధి నుండి రూ.లక్ష చెక్కును బుధవారం అందించారు. పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లు



గారి ఇంద్రసేనారెడ్డి, అదరాసు పల్లి శశిధరశర్మలతో కలిసి ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి సేవలు మరువ లేనివని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్, సిద్దిపేట జిల్లాల్లో పీఆర్టీయూ సంఘానికి లక్ష్మారెడ్డి ఎనలేని సేవలు అందించారని చెప్పారు. ప్రతి సభ్యుడిని పీ ఆర్ టీ యూ సొంత కుటుంబ సభ్యునిగా చూసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, కోహెడ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్నాడి మహేందర్ రెడ్డి, దర్శనాల నారాయణ, బెజ్జంకి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడబోయిన మల్లారెడ్డి, రేకుల పల్లి నరసింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముత్యాల సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయానికి (2) కంప్యూటర్లు వితరణ

- రీజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక పుట్టినరోజు సందర్భంగా అందజేత

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి రీజియన్ 8 చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంధాలయమునకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల సౌకర్యం కోసం (2) కంప్యూటర్లను బుధవారము బుధవారము బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంధాలయానికి అనేక మంది పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు వచ్చి చదువుకుంటున్నారని వారికి ఇంటర్నెట్ ఆన్లైన్ ద్వారా కావలసిన సమాచారాన్ని సేకరించడం కొరకు (2) కంప్యూటర్లు బహుకరించి నట్లు తెలిపారు .వీటిని నిరుద్యోగులు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డోనార్ లయన్ రేకులపల్లి శశాంకతో పాటు గ్రంథాలయం ఇంచార్జి మహమ్మద్ గఫార్, లయన్ రేకులపల్లి సుష్మ, జోన్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ మైక్రో క్యాబినెట్ మెంబర్ బెల్లంకొండ



జయపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు కావేటి రాజగోపాల్, వేల్పుల రమేష్, క్లబ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ మట్ట రాంరెడ్డి, డి.వి.ఎస్.మూర్తి, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి ఘనంగా సన్మానం



.మఠంపల్లి, అక్టోబర్ 1(తెలంగాణ పత్రిక)

మఠంపల్లి మండలం పెదవీడు గ్రామ రామాలయంలో ఏర్పాటు చేసిన కనక దుర్గమ్మ విగ్రహం వద్ద జరిగిన కోలాటం కార్యక్రమంలో పాల్గొన్న పెదవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీం మరియు ధర్మపత్ని షేక్ సఫియా బేగం ఈ సందర్భంగా దేవి శరన్నవరాత్రుల కమిటీ వారు, కోలాట బృందం వారు వారికి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాయం ఆదిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బూర సోములు పాల్గొన్నారు.

## ఘూన్ పూర్ గ్రామంలో దుర్గామాతను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- సాంస్కృతిక నృత్యాలు వీక్షించి పిల్లలను అభినందించి






తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి- అక్టోబర్ 01:-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సోనాల మండలంలోని ఘూన్ పూర్ గ్రామంలో నిర్వహించిన దుర్గామాత యజ్ఞ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పల్సి తాండ సోను మాత తో కలిసి పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి మహిళలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం యువతిలు చేసిన సాంస్కృతిక నృత్యాలను వీక్షించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ని యువతిలు సన్మానించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):



విజయ దశమి ( దసరా ) పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదన్నారు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందని ఈ పర్వదినాన్ని ప్రజ లందురు సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీ మంచితనమే చివరికి విజయం సాధిస్తుంది... ఇదే దసరా మనకి గుర్తుచేస్తుందన్నారు. " చెడు మీద మంచి విజయం సాధించే రోజు విజయ దశమి అని పాలపిట్టను చూస్తే శుభం కలిగినట్టే ప్రజలకు శుభం కలగాలని. అమ్మవారి అశీసులు, ప్రజల దీవెన ఎల్లపుడు ఉండాలని దసరా పండుగ ప్రజలందరికి మరిన్ని విజయాలు అందించాలని కోరారు.

## లక్ష్మారెడ్డి మాతృమూర్తి మృతి పై కేటీఆర్ సంతాపం...

- నివాళులు అర్పించిన నాయకులు...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



జడ్చర్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి శ్రీమతి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తెలంగాణ పత్రిక



# యువత స్వయంకృషితో ఎదగాలి

**- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కడ్తాల్ మండలంలో యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని గానుగుమర్ల తండ గ్రామంలో పద్మ పవన్ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన బోడియా నాయక్ కిరణం షాప్ ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ నాయకులు మోత్య నాయక్ శీను నాయక్ లక్పతి నాయక్ భీమన్,లాల్ రాజు చందర్ ,లక్ష్మణ్ ,పవన్ శీను, తాండ వాసులు ఉన్నారు.

# కోటగిరిలో మహా చండీయాగం

**- రేణుకదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో...**





కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 1.

కోటగిరి మండల కేంద్రంలోని రేణుకదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేద పండితుల మధ్య మహా చండీయాగం ఘనంగా నిర్వహించారు. చండీ యాగం జరుపుటకు దాతలు ముందుకు వచ్చి చండి యాగం నిర్వహించారు. చండీయాగంలో పాల్గొన్నా దంపతులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కప్ప సంతోష్ శ్రీకాంత్ చిత్తరి సంజీవ్ వర్షిత్ గుప్తా మామిడి కన్న సంజువ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని గా దర్శనమిచ్చిన అమ్మవారు



లక్షెట్టిపేట, అక్టోబర్ 01, తెలంగాణ పత్రిక:

లక్షెట్టిపేట మున్సిపాలిటీలో పరిధిలో గల ఇటిక్యాల లో శ్రీ ప్రసన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గామాత అమ్మవారు ఈరోజు శ్రీ మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు మహా చండీ యాగం నిర్వహించారు,తదనంతరం నిర్వహులు మాట్లాడుతూ ప్రజలందరు అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజల శ్రేయస్సు కోసమే ప్రతి సంవత్సరం తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్దలతో పూజిస్తున్నట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నిర్వహకులు గొల్లపెల్లి శ్రీధరాచార్యులు, రామానంద స్వామి చార్యులు. భవాని దీక్ష పరులు. గొల్ల కాంతయ్య, గడిగోపుల కిష్టయ్య,నిమ్మ రత్నాకర్,దొంత నర్సయ్య,దుంపటి కుమారస్వామి,బుద్దే సిద్దార్థ గోపాల్,సురేష్,భాస్కర్,సందీప్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం. తీర్థ ప్రసాద వితరణ మరియుఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి చేయూత

**- ఆలయ కమిటీ సభ్యులకు 2 లక్షల 50 వేల రూపాయల చెక్కు అందజేత...**
**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

వెల్దండ మండలం నారాయణపూర్ తండాలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు నారాయణపూర్ హనుమాన్ దేవాలయానికి ఐదు లక్షల 5,00,000 రూపాయల తో సహకారంలో బాగంగా మొదటగా విడతగా 2,50,





000 రెండు లక్షల యాభై వేల చెక్ ను దేవాలయ కమిటి సభ్యులకు అందజేయడం జరిగిందని దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని వాటిపునర్నిర్మాణాలు మనందరి బాధ్యత అని గుర్తు చేస్తూ,ఆలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు,తండా వాసులు మాట్లాడుతూమా దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన మాటకై కట్టుబడి ఈరోజు మొదటగా రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారని, ఇంత పెద్ద మొత్తంలో సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, భగవంతుని ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ అంజ్య,ఆలయ కమిటీ సభ్యులు గోపి, బనావత్ తారాసింగ్, లక్ష్మీపతి, నరసింహ, తార్సింగ్ లతో పాటు తాండవాసులు ఉన్నారు.

# అంకుస్ పల్లి లో గడ్డం సాయి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన యుఫ్ టి వి సి ఈ ఓ పాడి ఉదయ నందన్ రెడ్డి

**- చల్లూరులో అఖిల్ పాషా కుటుంబానికి పరామర్శ..**

వీణవంక ప్రతినిధి,అక్టోబర్ 1(తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కేంద్రంలోని అంకుస్ పల్లి కి చెందిన గడ్డం సదానందం కుమారుడు సాయికృష్ణ ఇటీవల రైలు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి బుధవారం గడ్డం సదానందం కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే చల్లూర్ గ్రామానికి చెందిన బీజేపీ మైనారిటీ నాయకులు అబ్దుల్ అఖిల్ ఇటీవల గుండెపోటుతో మరణిచడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అఖిల్ పాషా



కుమారుడికి పై చదువుల కోసం స్కాలర్షిప్ ని కూడా అందిస్తానని వాళ్ళ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభార్, అమృత ప్రభాకర్,సమిండ్ల చిట్టీ, ఎండి



నవాజుద్దీన్, అప్పని కొమురయ్య, లోకేష్, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్, పస్తాం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగను శాంతియుతంగా జరుపుకుందాం ఎస్ఐ దీకొండ రమేష్ పిలుపు

**- డ్రగ్స్‌కి బానిసైతే భవిష్యత్తు అంధకారం**
**- పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే జీవితం పాడవుతుంది.**
**- తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలి**
**- మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తప్పవు**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 1 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలం పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ బుధవారం ప్రజలకు సూచనలు చేశారు. దసరా పండుగను కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమైక్యంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విజయ దశమి సందర్భంగా గ్రామాల్లో జరిగే జమ్మి వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగాలని, అందరూ పరస్పర సహకారంతో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి



మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తు పాడు చేసుకోకూడదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటోందని గుర్తు చేశారు. డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరా, గంజాయి పండించడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్ర నేరాలని, వాటిలో ఇరుక్కుంటే తప్పించుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. అలాగే రాత్రి వేళల్లో రహదారుల వెంట బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఒక్కసారి పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే యువకుల భవిష్యత్తు అంధకారమవుతుందని, ఇలాంటి పరిస్థితులకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా క్రమంగా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని యువజన సంఘాలు పోలీసులకు సహకరించి మత్తు నియంత్రణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలని, పండుగ ఆనందాన్ని సమైక్యంగా పంచుకోవాలని ఎస్ఐ దీకొండ రమేష్ ప్రజలను కోరారు.

# పేద ప్రజల పెన్నిధి స్వర్గీయ బిరుదు రాయమల్లు జయంతి వేడుకలు

**- ఆత్మీయ సోదరుడు ఏజీపీ ఉప్పు రాజు ఆధ్వర్యంలో**

పెద్దపల్లి, నియోజకవర్గ అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)




పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,నిరంతర ప్రజా సేవకుడు,పేద ప్రజల అవసరాలను తీర్చడమే తన జీవిత ఆశయంగా మార్చుకున్న పేద ప్రజల పెన్నిధి స్వర్గీయ కీ.శే. బిరుదు రాయమల్లు 75వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం చౌరస్తాలో వారి ఆత్మీయ సోదరుడు, సీనియర్ ఏజీపీ ఉప్పు రాజు ఆధ్వర్యంలో రాయమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ,ఆనాడు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, స్వర్గీయ కీ.శే.నందమూరి తారక రామారావు దివ్య ఆశీస్సులతో రాజకీయ రంగ ప్రవేశం చేసి స్ఫూర్తితో పేద ప్రజలు,బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం ప్రజాసేవ చేశారన్నారు. అంతేకాకుండా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో 1994వ సంవత్సరంలో నందమూరి తారక రామారావు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ నుండి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి పెద్దపల్లి జిల్లాలోనే చరిత్ర తిరగరాసారన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం పెద్దపల్లి నియోజవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్లు, ప్రభుత్వ దవాఖానాలలో సౌకర్యాల వసతుల కల్పన వంటి కార్యక్రమాలు ప్రజల కోసం చేపట్టి వారికి అద్భుత సేవలు అందించారన్నారు. విశిష్ట రాజకీయ జీవితంలో ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో మంచి పేరు సాధించారన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేగా నిరుద్యోగులకు, యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తనదైన పాత్ర పోషించారని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఆ మహనీయుడు ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అన్ని వర్గాల ప్రజలతో మమేకమై అభివృద్ధి పరిచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాజకీయాల్లో హుందాతనానికి నిర్వచనంగా మహానేత అని ఆయన సేవలను గుర్తు చేశారు. రాయమల్లు ఆత్మీయ సోదరులం, అభిమానులం వారి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్లు, ఎల్.రాజయ్య, నూగిళ్ల మల్లయ్య మాజీ ఎం.పీ అమర్ నాథ్ అమీరిశెట్టి రామస్వామి, జడల సురేందర్, బండారీ రామ్మూర్తి, తోట శంకర్, కలవేన మహేందర్, తూముల శ్రీనివాస్, ఉనుకొండ భూమయ్య, ఉనుకొండ తిరుపతి,వైకుంఠం, కల్వల శంకర్, జవ్వాజి రాజేశం మహమ్మద్ అబ్బు, రియాజ్, మెంగని సంపత్ కిషోర్, కొంతం సురేష్, మెంగోని శ్రావణ్, పూరెల్లి రాజేశం,ఆసిఫ్, జాపతి సత్యం,అశోక్,తాళ్ళ కళ్యాణ్, మహిళా సోదరిమణులు ,రైతు సోదరులు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన ఎన్నికల కోడ్ పొలిటికల్ పోస్టర్లను తొలగిస్తున్న జిపి సిబ్బంది

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ మొదలుకాగా, వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాల్లో జిపి సిబ్బంది పొలిటికల్ సంబంధమైన పోస్టర్లను, వాల్ పెయింటింగ్ లను తొలగిస్తున్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ ముగియగా, రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ, ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లో రెండు దఫాలుగా, సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఎన్నికలు మూడు దఫాలుగా నిర్ణయిం చేందుకు సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్లపై కోర్టులో కేసు విచారణ అక్టోబర్ 8 తేదీన ఉండడంతో, నూతన అభ్యర్థులు కొంత అయోమయంలో పడ్డారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ మొదలు కాగా, గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో రాజకీయ సంబంధమైన పోస్టర్లను తొలగిస్తున్నారు.



అందులో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రంలో జిపి సిబ్బంది వాల్ పోస్టర్లను, వాల్ పెయింట్లను తొలగించారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శం, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 01,(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ హైటెక్స్ ఎక్సిబిషన్ సెంటర్లో బాలీవుడ్ కళాకారుడు మనోజ్ ముంతాషిర్, నిర్వహిం చిన మేరా దేశ్ పహలే ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్ర మోదీ ప్రదర్శించిన కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.దేశం కోసం,జన హితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోడీ, సేవలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోనున్నట్లు తెలిపారు. వడ్నగర్లో సాధారణ కుటుంబంలో పుట్టి బాల్యం నుంచి, ఆర్ఎస్ఎస్లో ప్రాచారక్గా కష్టసాధనతో ఎదుగుతూ, 1992లో లాల్చౌక్లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన సాహస ఘట్టం వరకు ప్రతి అంకం మన కళ్లముందు ప్రత్యక్షంగా ఆవిష్కృతమైంది. తరువాత గుజరాత్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపి, చివరికి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో మూడు సార్లు వరుసగా ప్రజల విశ్వాసం పొందిన ప్రధానిగా ఆపరేషన్ సిందూర్, రామ్ మందిర్, ఆర్టికల్ 379 మరియు ట్రిపుల్ తలాక్ వంటి మహా ఘట్టాలతో భారత్ను గర్వపడేలా చేసిన మోదీ జీ జీవన గాథను ఈ సంగీత రూపకంలో అద్భుతంగా ప్రతిబింబిం చారు. దేశ భక్తిని రగిలించే సంగీతం, మనసును కదిలించే నటన, కట్టిపడేసే కథనం ఇవన్నీ కలసి



మోదీ జీ జీవితం ఒక యుగప్రేరణగా మిగిలేలా చేశాయి. ప్రధాని మోదీ వ్యక్తిగత జీవితం లో ఎదుర్కొన్న అనుభవాలు, స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని పద్య కథనం, ప్రత్యక్ష సంగీతం కలగలిపి ఉద్వేగభరితంగా ప్రేక్షకులకు అందించారు. ప్రధాని జీవితంలోని విశేషాలను తెలిపే చిత్రాలను సైతం ప్రదర్శనకు ఉంచారు. హైదరాబాద్ వంటి అద్భుతమైన నగరంలో ప్రదర్శన నిర్వహించడంపై నాటక నిర్మాత మనోజ్ తెలిపారు. రెండు గంటల పాటు సాగే మేరా దేశ్ పహలే నాటకాన్ని దేశంలోని ముఖ్య నగరాలన్నింటిలో ప్రదర్శిస్తామని వివరిం చారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకపోతున్న మోడీ అడుగు జాడల్లో నడుస్తూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జీవిత ప్రయాణాన్ని వర్ణిస్తూ రూపొందించిన "మేరా దేశ్ పహలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్ర మోదీ" పేరిట అపురూపమైన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ



గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారు,మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారు, మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు,కేంద్ర , బొగ్గు %ఽ% గనుల శాఖ మంత్రివర్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు,ఎంపీలు ఈటెల రాజేందర్ , రఘునందన్ రావు , ధర్మపురి అరవింద్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ గౌతమ్ జీ, శ్రీ ప్రేమేందర్ రెడ్డి,తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్, శ్రీ రవి కుమార్ యాదవ్ గారు,రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు,రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,గౌరవ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పద్మ పురస్కార గ్రహీతలు, సినీ ప్రముఖులు, రంగా రెడ్డి జిల్లా బీజేపీ పదాధికారులు,ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల, తెలంగాణ పత్రిక,అక్టోబర్ 1:

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3విడతలలో ఎన్నికలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల



సంబంధిత శిక్షణ అందించడం జరుగు తుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహసిల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందు కొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని తెలిపారు.స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందిం చాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షో ల బద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తాం కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,అక్టోబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల రెండు దశాల్లో పకడ్బందీగా నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు సోమవారం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి దశలో కామారెడ్డి ఎల్లారెడ్డి డివిజన్లోని గాంధారి మండలం మినహా 13 మండలాల్లో 266 గ్రామపంచాయతీలకు నవంబర్ 4న ఎన్నికలు నిర్వహిస్తామని రెండో దశలో బాన్సువాడ డివిజన్ తో పాటు గాంధారి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఎనిమిదేనా ఎన్నికలు జరుగుతాయన్నారు ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకు మొదటి దశలో అక్టోబర్ 23న రెండో దశలో 27న పోలింగ్ జరుగుతుందని తెలిపారు ప్రచారం పార్టీ సమావేశాల కోసం ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల అభ్యర్థులు ఆర్డీవో వద్ద సర్పంచ్ వార్డు సభ్యులు అభ్యర్థులు తహసిల్దార్ వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. 5 వేల కంటే ఎక్కువ ఓట్లు ఉన్న గ్రామపంచాయతీలో సర్పంచి అభ్యర్థి రెండున్నర లక్షలు వార్డు సభ్యులు 50 వేలకు మించి ఖర్చు పెట్టొద్దు 5000 ఓట్ల కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి 1 లక్ష 50,000 వార్డు సభ్యులు 30 వేల లోపు ఖర్చు చేయాలి జడ్పిటిసి అభ్యర్థి నాలుగు లక్షలు ఎంపీటీసీల అభ్యర్థి ఒకటిన్నర లక్షల లోపు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆయన సూచించారు

# దసరా ఉత్సవాలకు పదివేల ఆర్థిక సహాయం

**– అందజేసిన టి డబ్ల్యూ జేఏ జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరులో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దసరా వేడుకలు, గూడూరు మండల ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోయే విధంగా, దసరా ఉత్సవాలు అంటే విధంగా చేయాలని అందరూ కొనియాడే విధంగా ఘనంగా నిర్వహించే దానిలో భాగంగా, టి డబ్ల్యూ జేఏ జిల్లా అధ్యక్షుడు, బానోత్ లక్ష్మణ్ నాయక్, హిందూ ఉత్సవ సమితి కమిటీకి 10,000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని గూడూరు మండల హిందూ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, కమిటీ సభ్యులు నరసయ్య, కాళిదాసులు స్వీకరించారు. ఈ దసరా ఉత్సవాల కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించి ఆర్థిక సహాయం చేసిన, టి డబ్ల్యూ జేఏ జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ దాతకు, హిందూ ఉత్సవ సమితి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# పోస్ట్ ఆఫీస్ లో పూజలు నిర్వహించిన సిబ్బంది



భిక్నూర్, అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

బిక్కనూరు పట్టణ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో అందరు సిబ్బంది కలిసి విజయదశమి వేడుకలు నిర్వహించడం జరిగింది అలాగే శాస్త్రోక్తంగా విజయదశమి ఆయుధ పూజ నిర్వహించి సిబ్బందితోపాటు పలువురు గ్రామ ప్రజలు ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వినూత్నంగా ఆలోచన చేసి పోస్ట్ ఆఫీస్ లో విజయదశమి పూజలు నిర్వహించడం చాలా కొత్తగా అనిపించిందని ఇలా నిర్వహించడం చాలా బాగుందని ప్రజలు ఆపోయారు. అలాగే పోస్ట్ ఆఫీస్ ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలు గురించి అధికారులు ప్రజలకు తెలియజేశారు.

# త్వరిత గతిన స్పందించిన అధికారులు



భిక్నూర్, అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

బిక్కనూరు పట్టణ కేంద్రంలోని స్వయంభూ సిద్ధరామేశ్వర కమాన్ వద్ద కొన్ని రోజుల నుండి పని చేయకుండా ఉన్నటువంటి లైట్స్‌ని అధికారులు మార్చడం జరిగింది. గత కొన్ని రోజులుగా కమాన్ వద్ద లైట్స్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన పంచాయతీ అధికారులు సత్వరమే స్పందించి రిపేరు చర్యలు తీసుకున్నారు. దసరా పండుగ పూట ప్రజలు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలి వెళ్తారు గనక వారికి ఇబ్బందులు కలగకూడదని పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని బాగు చేయించడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

**– ఉప్పల ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 01



తలకొండపల్లి మండలంలోని పెద్దూర్ తండా గ్రామానికి చెందిన మూడవత్ లక్కా నాయక్ అనారోగ్యంతో బాధపడు తూ మరణించడం జరిగింది. విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము అంద జేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్, పడకల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ వార్డ్ సభ్యులు రవి,పుల్యా, గ్రామ పెద్దలు పొమ్య నాయక్,కిషన్ నాయక్, కిరణ్ నాయక్,శ్రీను నాయక్, బిల్య నాయక్,వాస్రం నాయక్, రాంచంద్ నాయక్ గ్రామ నాయకులు కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబరు 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం దుర్గారం గ్రామ పంచాయతీ పరిధిలో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సూచనలతో, స్థానిక సంస్థల ఎన్నికల పై మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ చారి, మాజీ వైస్ ఎంపీపీ జంపన్న ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం.దుర్గారం గ్రామం లో నిర్వహించారు. అలాగే ప్రభుత్వ పథకాలు కొత్త రేషన్ కార్డు, సన్నా బియ్యం, 42/.బిసి రిజర్వేషన్, 2లక్షల రుణమాఫీ మరన్ని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి జిల్లా కలెక్టర్



సంగారెడ్డి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాలో 613గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నోటిఫికేషన్ వెలువడిన అందునా గ్రామాల్లో ఎన్నికల కోడ్ వర్తిస్తుందని ఆమె తెలిపారు రాజకీయ నాయకుల ఫోటోలకు ముసుగులు వేసి కోడి అమల్లో ఉంటుంది కాబట్టి గ్రామాల్లో కోడును ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. రాజకీయ ప్రజా ప్రతినిధులు అందరూ కోడును పాటిం చాలని ఎవరు ఉల్లంఘించిన కడియం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రైతులందరికీ దసరా శుభాకాంక్షలు.

- ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం పెంబట్ల అరే.గంగారం

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) అక్టోబర్ 1

సారంగాపూర్ మండల రైతులకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం పెంబట్ల అరే. గంగారం సూచించారు. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చును అని సూచించారు. పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి అని ఆయన పేర్కొన్నారు.

## హిందువులంతా ఐకమత్యంగా ఉండాలి



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక)

హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ అప్పాల ప్రసాద్ సూచించారు.ఆర్ఎస్ఎస్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జన్నారం లోని జ్యోతి గార్డెన్స్‌లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో ఆర్ఎస్ఎస్ ప్రముఖ పాత్రను పోషిస్తుంది అన్నారు. ప్రతి హిందువు దేశభక్తిని, దైవభక్తిని కలిగి ఉండాలని వారు కోరారు. హిందువులంతా ఐక్యంగా ఉంటే దేశ రక్షణ బాగుంటుందని వారు వివరించారు.

# తెలంగాణ అండర్ 19 క్రికెట్ స్టార్ జాల రాము ను ,తుంబూరు దయాకర్ రెడ్డి ఘనంగా అభినందించారు

- యువ క్రికెటర్ ప్రతిభకు మన్నన, భవిష్యత్తులో విజయాల కోసం శుభాకాంక్షలు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ స్టేట్ అండర్ 19 క్రికెట్ టీమ్ లో ప్రతిభ చూపిస్తున్న యువ క్రికెటర్ జాల రామ్ ఇటీవల ప్రత్యేక గౌరవం పొందాడు. రాష్ట్ర రాజకీయ రంగంలోని ప్రముఖ వ్యక్తి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వ్యక్తిగతంగా ఆయనను సందర్శించి అభినందనలు తెలిపారు. రామ్ క్రీడా ప్రతిభను పరిశీలించిన తరువాత, దయాకర్ రెడ్డి ఆయనను ప్రోత్సహించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా రంగంలో తన ప్రతిభను మరింత మెరుగుపరచి, తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశ స్థాయిలో కూడా పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని, తెలంగాణకు గొప్ప ఖ్యాతిని



తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాను అందుకున్న ప్రోత్సాహాన్ని మరింత కృషి చేయడానికి ఉపయోగిస్తానని, దేశ క్రీడా రంగంలో తాము గుర్తింపు పొందే విధంగా ప్రయత్నిస్తానని చెప్పారు. తన ఆట శైలి, శిక్షణ పద్ధతులు, మరియు కృషి ద్వారా యువతకు స్ఫూర్తిగా నిలిచేలా చేసే లక్ష్యం ఉందని ఆయన అన్నారు. క్రీడా రంగంలో యువతకు మోడల్‌గా నిలిచే సందర్భం ఈ సందర్భన యువ క్రీడాకారులందరికీ ప్రేరణగా నిలిచింది. తాము క్రీడలో ప్రతిభ చూపించడానికి కృషి చేస్తే, సమాజంలో గుర్తింపు పొందే అవకాశం ఉందని రామ్ నీ దయాకర్ రెడ్డి ఘనంగా అభినందించి ఈ వేడుకలో క్రీడాకారుడి విజయానికి అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడం ముఖ్యంమని చెప్పదగిన విషయం భవిష్యత్తులో తాజా ప్రోత్సాహంతో తన శిక్షణ, ఆటను మరింత దృఢంగా కొనసాగిస్తారని ఆయన అభిమానులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర క్రికెట్ రంగంలో యువతకు ఇది ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ మరియు అంతర్జాతీయ విజయాలు సాధించడానికి యువ క్రీడాకారుడు సన్నాహాలు చేస్తున్నారు.ఈ సందర్భం రాష్ట్రంలో యువతకు స్ఫూర్తి కలిగించే ఘట్టంగా నిలిచింది. ప్రతి క్రీడాకారుడు కృషి, పట్టుదల, సమయం సమర్పణ ద్వారా ప్రతిభను చాటవచ్చు అని ఈ ఘనమైన అభినందన వేడుక సూచిస్తోంది.

# శ్రీ సాయి అయ్యప్ప దేవాలయంలో ఆర్యవైశ్య మహాసభ

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 1.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల సీనియర్ సిటిజన్స్ ఫోరం మరియు టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రసూల్ బి జిల్లా సీనియర్ సిటిజన్స్ శాఖ మరియు జిల్లా సంక్షేమ శాఖ అధికారి నిజామాబాద్ నుంచి హాజరైనారు. కోటగిరి మండలంలో సీనియర్ సిటిజెన్‌లకు శ్రీ నాగనాథ్ శాస్త్రి ఇనందర్ గవిని రంగారావు సీనియర్ ఉపాధ్యాయులు బికినీ రాజు, మహిళల తరఫునుంచి పోలా కుసుమ విటల్ రావు గుప్త గార్లను ఘనంగా సన్మానించడం జరిగింది . టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కెప్టెన్ ఎర్ర సాబ్ సాయిల్ సైనికులు, కోటగిరి గ్రామానికి చెందిన రాజు సైనికులను సన్మానించినారు. రైతన్నలకు సన్మానంలో భాగంగా గడ్డం నర్సింలు రెడ్డి లక్ష్మయ్య లింగాపూర్ గారిని వేదికపై ఘనంగా సన్మానం చేయడమైనది.ఈ కార్యక్రమంలో పోలా విట్టల్ రావు అధ్యక్షులు జిల్లా





ఆర్యవైశ్య మహాసభ, బర్ల సత్యనారాయణ అధ్యక్షులు కోటగిరి సీనియర్ సిటిజన్ ఫోరం తాటి వీరేశం చైర్మన్ డి ఎం ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రాజేశ్వరి పటేల్ గంగాధర్ రావు దేశ్ముఖ్ బీరుకూరు గంగాధర్ బోధన్ డివిజన్ సీనియర్ సిటిజన్ ఫోరం నుండి కాసుల సాయిల్ విశినాథం హాజరైనారు ఈ సందర్భంగా విశ్వనాథం గారు జాతీయ సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా వారిని సన్మానించినాము ఈ కార్యక్రమంలో సేవలందిస్తున్న మా శెట్టి నరసయ్య గారిని అదేవిధంగా ఇతర ప్రముఖులను సన్మానించినది కార్యక్రమంలో మహిళల తరఫునుంచి అమ్మ ఫౌండేషన్ అమ్మ కోటగిరి హాజరైనారు అదేవిధంగా మాజీ సర్పంచ్ స్వరూప హాజరైనారు అయ్యప్ప భక్తులు మరియు కోటగిరి గ్రామస్తులు సుమారు 500 మంది ఈ కార్యక్రమానికి హాజరైనారు కోటగిరిలో సీనియర్ సిటిజన్స్ ఫోరం చేస్తున్న కృషిని రసూల్ బి అభినందించారు అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు ఈ రకంగా జిల్లాలో ప్రత్యేకమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు కోటగిరి గ్రామస్తులందరిని అభినందించారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పూర్వ విద్యార్థులు 2016-2017 బ్యాచ్ జడ్.పి.హెచ్.ఎస్ పెంబట్ల-కొనాపూర్

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) అక్టోబర్ 1

భారతీయ సాంప్రదాయంలో సత్యం ఎల్లప్పుడూ అసత్యం పై, ధర్మం అధర్మంపై, మేలుకి చెడుపై సాధించే విజయానికి ప్రతీకగా నిలిచే పండుగే విజయదశమి. నవరాత్రుల ఘనోత్సవం అనంతరం వచ్చే ఈ పండుగకు దేశమంతా ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. అమ్మవారి ఆరాధనలో గడిపిన తొమ్మిది రోజుల తర్వాత, పది వ రోజు అయిన ఈ విజయదశమి పర్వదినం శుభాన్ని, శాంతిని, విజయాన్ని అందించే పవిత్ర దినంగా భావిస్తారు. ఈ రోజు మహిషాసుర మర్దిని దుర్గాదేవి చెడుపై గెలిచి ధర్మానికి స్థిరపడి నిలిచిన ఘట్టం మనకు ధైర్యం, ఆత్మవిశ్వాసం, విజయం సాధించగల శక్తిని నేర్పుతుంది. రామాయణంలో శ్రీరాముడు రావణాసురుని సంహరించిన సందర్భం కూడా విజయదశమి ప్రాధాన్యాన్ని మరింత వెలుగులోనికి తెస్తుంది. అందుకే ఈ పర్వదినం మనలోని చెడు అలవాట్లు, అనుమానాలు, నిరాశలను తొలగించి మంచి ఆలోచనలు, సానుకూలత, నూతన ఆశలను నింపుతుంది. ఈ సందర్భంగా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి దయా కటాక్షాలతో ప్రతి ఇంటిలో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సంతోషం నిండాలని, సమాజంలో ఐకమత్యం, స్నేహభావం పెరిగి,ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు తథ్యం కావాలని కోరుకుంటున్నాము. బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ విజయదశమి శు భాకాంక్షలు దోస్తులు.పూర్వ విద్యార్థులు 2016-2017 బ్యాచ్ జడ్.పి.హెచ్.ఎస్ పెంబట్ల-కొనాపూర్.

# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతోకలిసి పరిశీలించారు.ఈ సందర్భంగాఓజిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష మాట్లాడు తూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు ,రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని



ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం



సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల కబంధహస్తాల నుంచి గాజులరామారం ప్రభుత్వ భూములను రక్షించాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక)

గాజులరామారంలోని వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి రక్షించాలని కోరుతూ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా బడా బాబుల భరతం పట్టాలని కోరారు. పేదలకు డబుల్ బెడ్రూంలు కట్టివ్వాలని, సర్వే నంబర్ 307 లోని 317 ఎకరాల ప్రభుత్వ భూములలో వెలిసే వెంచర్లలో స్థలాలు, ఫ్లాట్ లు కొని మోసపోవద్దన్నారు. తహసీల్దార్, చీఫ్ సెక్రటరీ, విజిలెన్స్, హైడ్రా వరకు అన్ని సంస్థలకు ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశామన్నారు. ప్రభుత్వ భూముల్లో చోటు చేసుకున్న అక్రమాలను వెలికి



తీయడమే కాకుండా ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేయొద్దని కోరుతూ జీ హెచ్ ఎం సి కమిషనర్ కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించామని చెప్పారు. కొందరు బడా భూస్వాములు, పారిశ్రామిక వేత్తలు, భవన నిర్మాణదారులు ప్రభుత్వ భూములను ప్రైవేట్ పట్టా భూములుగా నమ్మిస్తూ తప్పుడు పత్రాలను సృష్టించి వేల కోట్ల విలువ చేసే భూముల ను స్వాధీనం చేసుకున్న విషయం ఇటీవల హైడ్రా కూల్చివేతలలో బయటపడిందన్నారు. హైడ్రా కంచె వేసిన తర్వాత కొందరు దౌర్జన్యంగా తొలగించి మళ్ళీ కబ్జా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలకు పాల్పడిన పెద్దలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ను కోరారు. ఫెన్సింగ్ తొలగించిన వారిపై ఎందుకు కేసులు పెట్టకుండా తాత్సారం చేయడం వెనుక అధికారులకు ఉన్న ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ శ్రవణ్ మాట్లాడుతూ, 307 సర్వే నంబర్ లోని వేల కోట్ల విలువ చేసే 320 ఎకరాల భూమిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కబ్జా చేశాడని, అతనితోపాటు అనేకమంది పెద్దలు ఇక్కడి భూముల్లో వెంచర్లు వేశారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావ్ పోరాటం చేస్తున్నారని, ఆ భూమిని కాపాడాలని హైడ్రా కమీషనర్ ను కోరారు.

# దసరా పండగ సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పినపాక,, అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో గోపాలరావుపేట మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఉడుముల ఐలయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేశారు. క్రికెట్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండగ సందర్భంగా గోపాల రావుపేట గ్రామ యూత్ తరపునుండి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తామని తెలిపారు. సుమారుగా 50 క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా 30 వేల రూపాయలను ఉపేంద్ర





ఎలక్ట్రికల్స్, రెండవ బహుమతి 20వేల రూపాయలు డిజె సత్తి జ్ఞాపకార్థంగా ఇవ్వనున్నారని తెలిపారు. పినపాక మండలంలో ప్రతి ఒక్కరు క్రికెట్ మ్యాచ్లకు హాజరై వీక్షించాలని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేందర్, నిట్టా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఉడుముల ఐలయ్య, కొంపెల్లి మల్లేష్, కొంపల్లి సంతోష్, ఉడుమల రామచంద్రు, నిర్వాహకులు జలగం అశోక్, కొంపెల్లి నాగేష్, రేస్ కోటేశ్వరరావు మార్తా మనోజ్, మొదలైన వారు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఉయ్యాల బహుకరించిన బంద్రుగొండ నివాసి రవి

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల ద్వారా పాలకమండలికి బహుకరణ**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం పరిధిలో ని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలోని, కనకదుర్గ దేవాలయం పెద్దమ్మ గుడికి,బంద్రుగొండ, గ్రామానికి చెందిన, అనుగోజు రవి, సతీమణి కళావతి, దంపతులు సుమారు,60 వేల రూపాయల, విలువగల, ఉయ్యాలను, బహూ కరిం ఓచారు. బుధవారం దేవాలయం ఆవరణలో, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,ద్వారా ఈ, ఉయ్యాలను, దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,పాలక మండలి సభ్యులకు అప్పగించారు. దాతను అభినం దించిన కొత్వాల పెద్దమ్మ తల్లి దేవాలయానికి



ఉయ్యాలను, బహుకరించిన,రవిని, శాలువా కప్పి సత్కరించిన,కొత్వాల, ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్



అధ్యక్షులు కొండం వెంకన్న,ఆర్టిఏ డైరెక్టర్ బాదర్ల జోషి, గ్రామస్తులు కొండం పుల్లయ్య, బండపెల్లి వెంకట నారాయణ,గంధం నరసింహారావు,దంతోజు కామాచారి,బాదర్ల నాగేశ్వరరావు,బానోతు బాలాజీ, పరిపూర్ణాచారి, శ్రావణి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# టీ.జే.ఎం.యూ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వలబోజు సుదర్శన్ చారి

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాలతో తెలంగాణ స్టేట్ టీజేఎంయూ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వలబోజు సుదర్శన్ చారి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఒకే స్టేట్ యూనియన్ లో సభ్యుడుగా, జిల్లా స్థాయి వరకు, జిల్లా స్థాయి నుంచి యూనియన్ నియమ నిబంధనలతో పని చేసి ఇప్పుడు తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వలబోజు సుదర్శన్ చారి ఎంపికైనందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ యూనియన్ విధానాలు



తెలుసుకొని ప్రతీ ఒక్క జర్నలిస్టు సభ్యులకు సహాయ,సహకారాలు అందిస్తూ అందరూ ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీ వలబోజు సుదర్శన్ చారి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులకు తన తోటి యూనియన్ లో పనిచేసిన ప్రతీ ఒక్క సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇక మునుముందు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కృషిలో రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ ఆదేశాల ప్రకారం తను నడుస్తానని తెలియజేశారు.రాష్ట్రంలో ఉన్న ప్రతీఒక్క జిల్లాలో కూడా తన వంతుగా యూనియన్ ఎదుగుదలకు కృషి చేస్తాని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఏ పదవులో ఉన్న సభ్యులకైన జర్నలిజంలో ఎటువంటి సమస్య వచ్చినా కచ్చితంగా అండగా ఉంటానని తెలియజేశారు.

# దసరా వేడుకలో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**– గూడూరు హిందూ ఉత్సవ సమితి కమిటీ మేరెడ్డి సురేందర్ ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– అక్టోబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం, ప్రతిష్టాత్మకంగా, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే, రావణాసుర వధ. విజయదశమి, దసరా వేడుకకు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ను, గూడూరు మండల కేంద్రంలో, అక్టోబర్ 02వ, తేదీ గురువారం రోజున రామ్ లీలా మైదానంలో (అంగడి స్థలం) సాయంత్రం 5:00 గంటలకు నిర్వహించ తలపెట్టిన రావణాసురవధ కార్యక్రమంలో పాల్గొనవల సిందిగా, హిందూ ఉత్సవ సమితి నుండి మేరెడ్డి సురేందర్ మర్యాదపూర్వకం గా కలిసి, షాలువతో చిరు సత్కారం కావించి, గూడూరు మండల హిందూ ఉత్సవ సమితి కమిటీ ఆదేశాల మేరకు, గూడూరు మండల కేంద్రంలో నిర్వహించే దసరా వేడుకలకు ఆహ్వానించారు.



## అమ్మవారిని దర్శనం చేసుకున్న ఎమ్మార్వో



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక )

శ్రీ శ్రీ శ్రీ దుర్గ భవాని దేవాలయం మందమర్రి (KK 1 సి ఎస్ పి ) అమ్మ వారి నవరాత్రలలో భాగంగా 10వ రోజు సందర్భంగా మహిషసు రామర్థిని అవతారంలో దర్శనమిస్తూన్న అమ్మవారిని భారీ ఎత్తున భక్తులు దర్శనం చేసు కొని అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. అలాగే ముఖ్య అతిథిగా మంద మర్రి పట్టణ ఎమ్మార్వో సతీష్, దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదం తీసుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింగ్ భవాని దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పువ్వాడ నగర్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు



అక్టోబర్ 1 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండల కేంద్రంలోని పువ్వాడ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగపల్లి నూతన్ ప్రసాద్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షులు దీప్లా నాయక్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ నెంబర్ నారాపోగు విజయ్, పడాల రాజు, శిరీష, వినోద్, జనార్దన్ తదితరులు బిఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దీప్లా నాయక్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కలిసికట్టు గా కలిసి పనిచేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలో షేక్ సిద్దిక్, జక్కం స్వాతి, కొమ్ము సుధాకర్, రఫి,రాములు, రామకృష్ణ,శివ,నీల, ఇస్మాయిల్,సాధిక్ పాషా, గోపి, చిన్నప్ప, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘి స్తే కేసులు

**– కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి ,అక్టోబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో స్థానిక ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు సామాజిక మాధ్యమాలలో ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిన ఊరుకోబోమ్ అని అన్నారు జిల్లాలో ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తామని 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లేవారు వాటికి సంబంధించిన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని సూచించారు లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేయాలి అని రౌడీషీటర్ లను బాండోవర్ చేస్తామని ఆయన విలేకరులకు తెలిపారు ఎన్నికలలో పోటీ చేసే ప్రతి ఒక్క అభ్యర్థులు తప్పనిసరి ఎన్నికల నియమాలని ముల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక అక్టోబర్ 01



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకం గా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.

తెలంగాణ పత్రిక తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్


## గంగాధర క్షేత్రంలో భక్తుల సందడి చండీ యాగం, సామూహిక పూజలు



ఇల్లంతకుంట అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో చండీ మహా యాగం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. చండి మహా యాగంతో పాటుగా, సామూహిక కుంకుమార్చనలు", సుహాసిని పూజ", పాటుగా గంగాధరుడికి విశేష అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గంగాధర క్షేత్రం ఆధ్వర్యంలో, మూగు దామోదర అన్నదాన సత్రంలో, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య ంక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, ప్రముఖ పురోహితులు మూగు నాగరాజు శర్మ అనూప్ శర్మ, నాగలింగం పంతులు, తో పాటుగా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాల లో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగు మామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## ఘనంగా స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు.





పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 1 ( తెలంగాణ పత్రిక )

అందరి ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ సుల్తానాబాద్ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు వారి కుటుంబసభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంధాలయం చర్మన్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఈ దసరా పండుగకి కూడా బతుకమ్మ చీరలు ఇవ్వరా
- ముస్లిం సోదరులకు రెండు రంజాన్ పండుగలకు రంజాన్ తోఫా ఎటు పోయింది
- క్రైస్తవ సోదరులకు రెండు క్రిస్టమస్ పండుగలకు క్రిస్టమస్ కిట్లు ఎటుపోయాయి
- పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు,కాంపెల్లి కనకేష్ పటేల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నది. అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వస్తే రాగానే హామీలన్నీ నెరవేరుస్తామని తీరా అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని 22 నెలలు గడిచిన ఇంతవరకు ఒక హామీ కూడా అమలు చేయట్లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం దసరా పండుగకు బతుకమ్మ చీరలు, ముస్లిం సోదర, సోదరీమణుల కోసం రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు పంపిణీ చేసి పేద ప్రజల సంతోషంలో



పాలుపంచుకున్నారని, కానీ 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రెండు దసరా పండుగలు, రెండు క్రిస్టమస్ పండుగలు, రెండు రంజాన్ పండుగలు వచ్చాయి కానీ ఏ పండుగకు కూడా పేద ప్రజల కోసం రేవంత్ సర్కారు ఏమి చేయడం లేదని దసరా పండుగకు బతుకమ్మ చీరలు, క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు, రంజాన్ పండుగకు రంజాన్ తోఫాలు అందించడం ఆపేసి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, ఈ దసరా పండుగకు పాల్వంచ మున్సిపాలిటీకి 1026 డ్వాక్రా గ్రూపులకు గాను 10131, పాల్వంచ మండలానికి 853 డ్వాక్రా గ్రూపులకు గాను 8495 బతుకమ్మ చీరలు వచ్చి పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలో ఉన్నాయని, ఈ బతుకమ్మ చీరలను డ్వాక్రా గ్రూపు సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు మాత్రమే పంపించారని పాల్వంచ పట్టణ, మండలంలో ఉన్నటువంటి డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా లేనటువంటి పేద మహిళలకు ఎవరికి బతుకమ్మ చీరలు ప్రభుత్వం నుండి రాలేదని, వచ్చిన ఈ బతుకమ్మ చీరలను కూడా ఈరోజు వరకు ఎవరికీ పంపిణీ చేయకుండా పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలోనే ఉంచారని, గత సంవత్సరం దసరా పండుగకు కూడా ఇలాగే చేశారని, రేపు దసరా పండగ వస్తున్న ఈరోజు వరకు ఈ చీరలు పంపిణీ పోవడానికి కారణం ఏంటని దసరా పండుగ అయిపోయిన తర్వాత ఈ చీరలను ఏం చేస్తారో చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామని తక్షణమే పాల్వంచలో ఉన్నటువంటి బతుకమ్మ చీరలను మహిళలకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన, అలాగే డిసెంబర్ నెలలో రాబోయే క్రిస్టమస్ పండుగకు క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ కిట్లు అందజేయాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# షిరిడి సాయిబాబా దేవాలయంలో షిరిడి సాయిబాబా 107వ పుణ్యతిథి (సమాధి) పూజలు

ప్రారంభించిన పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,కొత్వాల దంపతులు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, శ్రీ షిరిడి సాయిబాబా 107వ పుణ్యతిథి(సమాధి) పూజలు పాత పాల్వంచలో ఘనంగా ప్రారంభం అయ్యాయి.పాత పాల్వంచలోని,శ్రీ షిరిడి సాయిబాబా భజన మందిరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఆలయ పూజారి,దాసోజు సతీష్ ఆచార్యులు,ఆధ్వర్యంలో,బాబా, వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుధవారం తెల్లవారు జామున, కాగడా హారతి, సుగంధ ద్రవ్యమాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు, చేశారు.,షిరిడి సాయిబాబాకు, అఖండ దీప సేవ



చేశారు. ఈ ప్రత్యేక పూజల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొని పూజలు చేశారు. షిరిడి సాయిబాబా ఆలయ ధర్మకర్తల మండలి వ్యవస్థాపకులు ధర్మకర్త,ముత్యాల కోటేశ్వరరావు సతీమణి కృష్ణవేణి,



దంపతుల నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య,కొండం వెంకన్న కమిటీ సభ్యులు ముదిగొండ శ్రీనివాసరావు, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, పాశం వరలక్ష్మి,కృష్ణకుమారి, నాగలక్ష్మి,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక అక్టోబర్ 01

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా






అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- దుర్గామాత మండపం లో పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన
- బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వనమా రాఘువ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

చుంచుపల్లి మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డు బంజారాహిల్స్ కాలనీలో దుర్గామాత నవరాత్రుల మండపాన్ని సందర్శించి, పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,వనమా రాఘువేందర్, ఈ యొక్క కార్యక్రమంలో, మాజీ మున్సిపల్



వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్ కోటేశ్వరరావు, చుంచుపల్లి మండల యూత్ అధ్యక్షులు కన్ని, బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షుడు



దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ సుజాత, భీముడు, బొమ్మిడి రమాకాంత్, అశోక్, అమరేందర్, శ్రీనివాస్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండల జడ్పీటిసి అభ్యర్థిగా, రాయల శాంతయ్య

- కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా పనిచేసిన వ్యక్తి, రాయల
- గత బిఆర్ఎస్ పాలనలో ఎన్నో అక్రమ కేసులు పెట్టిన భయపడని వ్యక్తి
- కొత్తగూడెం నియోజకవర్గంలో, సభ్యత్వాలు అధిక సంఖ్యలో చేర్పించిన నాయకుడు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, చుంచుపల్లి మండల జడ్పీటిసి బరిలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీకి విధేయు డు గా పనిచేసిన అనుభవం, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ విధేయులుగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కృష్ణ, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, ఎన్నో కార్యక్రమాలు, రచ్చబండ, సభ్యత నమోదు, కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు గురి చేసినప్పటికీ, ఎన్నో అక్రమ కేసులు పెట్టిన భయపడకుండా, పార్టీని ముందు నడిపించిన వ్యక్తి, మన నాయకుడు రాయల శాంతయ్య, ఇలాంటి నాయకుడుకు,ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ లో భాగంగా, చుంచుపల్లి మండల జడ్పీటిసి అభ్యర్థిగా, మనం ముందుకు వస్తున్నాడు, ప్రజలారా ఆలోచించండి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పని చేసే వ్యక్తిని ఎన్నుకోండి, మీకు ఏ సమస్య వచ్చినా, రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మీ సమస్యల పరిష్కారణకై పనిచేస్తానని, ఈ పత్రిక ప్రకటన ద్వారా హామీ ఇస్తున్నాను, ఆదరించండి, మీ ముందుకు వస్తున్న, మన నాయకుడు రాయల శాంతయ్య, మీ అండదండలతో రానున్న రోజుల్లో, ప్రతి గడపకు వస్తున్న, నన్ను దీవించి ఆదరించమని వేడుకొనుచున్నాను.

# పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

నార్సింగి అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని బుధవారం ప్రాథమిక వెటర్నరీ సెంటర్ ను జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ఆసుపత్రి లోని మందుల వాక్సినేషన్ రికార్డులను మందుల నిల్వలు తదితర వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ వెంకటయ్య మాట్లాడుతూ ఆసుపత్రి పని తీరు కోసం ఆకస్మిక పర్యటన చేసినట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులను ఇటీవల సరఫరా జరిగిన మందుల నిల్వలు పరిసరాలను పర్యవేక్షించడం జరిగిందని మండల పశు వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.వర్షా కాలంలో జీవాలు పశు వులలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువ అని వాటికి సంబంధించిన అన్ని రకాల మందులు కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఇటీవలే జిల్లాకు 42 లక్షల మందులు వచ్చాయని అలాగే గొర్రెలు జీవాల కోసం డివోర్మింగ్ మందులు కూడా వచ్చాయని త్వరలోనే అన్ని మండలాలలో డివోర్మింగ్ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.సాధారణంగా వర్షా కాలంలో జీవాలలో వచ్చే పీపీఆర్,షిపాక్స్,ఎల్ఎస్డీటీకు సంబంధించిన టీకాలు కూడా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వెటర్నరీ కేంద్రంలో గోపాల మిత్ర ఫజల్, అటెండర్ స్వామి ఉన్నారు.

# ప్రజలందరికీ విజయదశమి మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నవారు

- నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి , కరాటే వేణు
- విజయదశమి ధర్మం అధర్మంపై విజయం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



భారతీయ సంప్రదాయంలో దసరా పండుగకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఇది ధర్మం అధర్మంపై, సత్యం అసత్యంపై, మంచిపై చెడు విజయం సాధించిన ప్రతీక. ప్రతి సంవత్సరం నవరాత్రుల ఘనోత్సవం అనంతరం వచ్చే ఈ పవిత్ర దినం ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం మరియు విజయాలను నింపే మహా పర్వదినం. చారిత్రక మరియు సాంప్రదాయ విశేషాలు: రామాయణం ఆధారంగా: శ్రీరాముడు రావణాసురుని సంహరించిన ఘట్టం, ధర్మానికి నిలకడ చూపే ఉదాహరణ. దేవీ మహాత్మ్యం ఆధారంగా: మహిషాసురుని సంహరించిన దుర్గాదేవి, భక్తజనాలకు రక్షణ కల్పించడం. ఈ ఘట్టాలు మనకు ధైర్యం, ఆత్మవిశ్వాసం, సాహసము, నిబద్ధత వంటి విలువలను గుర్తు చేస్తాయి. మనలోని చెడు అలవాట్లు, భయాలు, నిరాశలను తొలగించి, కొత్త ఆశలు, ఉత్సాహం, సానుకూల ఆలోచనలు నింపే శక్తిని ఇస్తుంది. నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి సేవా, వ్యాపార మరియు నాయకత్వ ప్రతిభ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఖమ్మం జిల్లాలో ప్రసిద్ధి పొందిన వ్యక్తి. ఆయన సామాజిక సేవ, వ్యాపార ప్రతిభ, వాస్తు సేవల రంగంలో ప్రజలకు స్ఫూర్తిని ఇస్తున్నాడు. ప్రధాన పదవులు మరియు బాధ్యతలు: ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ – ప్రజలకు భరోసా, ఆర్థిక సురక్షా సేవలు. కేర్ హెల్త్ సీనియర్ అడ్వైజర్ – ఆరోగ్యం, వైద్య, పేషెంట్ కేర్ ఫీల్డ్‌లో మార్గదర్శకత్వం. రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు – వ్యాపార అభివృద్ధి, కమ్యూనిటీ ప్రాజెక్టుల ద్వారా ప్రాంతీయ ప్రగతి. సామాజిక సేవలో విశేషాలు: గ్రామాలు, పట్టణాలలో ఆరోగ్య శిబిరాలు, విద్యా మార్గదర్శకత, వాస్తు సలహాలు నిర్వహించడం. ప్రజల సమస్యలను స్వయంగా అర్థం చేసుకొని సహాయం చేయడం. యువతకు గైడ్‌లైన్, మెంటార్షిప్ అందించడం, వ్యక్తిగత మరియు వృత్తి పరంగా ప్రోత్సహించడం. అత్యంత ఇబ్బందైన సందర్భాల్లో కూడా ప్రత్యక్ష సహాయం. నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి చేసే ప్రతి కార్యక్రమం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు, ఆశ, ధైర్యం, విజయం కోసం. ఆయన ప్రతిభ, సేవా మనోభావం, నాయకత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి. కరాటే వేణు – క్రీడారంగంలో ప్రతిభ మరియు యువతకు స్ఫూర్తి కరాటే వేణు చిన్నవయసు నుంచే క్రీడా సాధనలో నిలిచిన ప్రతిభావంతుడు. క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యం ద్వారా రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రధాన విశేషాలు: క్రీడా మానసికత, శక్తి, ధైర్యం పెంపొందించడం ద్వారా యువతలో స్ఫూర్తి. క్రీడా శిక్షణలో అనేక అవార్డులు, సర్టిఫికెట్లు. స్థానిక మరియు రాష్ట్ర స్థాయి క్రీడా శిబిరాలు, వార్షిక పోటీలు నిర్వహించడం. యువతలో క్రీడా ప్రేమ, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతను పెంపొందించడం. కరాటే వేణు క్రీడా రంగంలో ప్రజలందరికీ మోడల్, నాయకత్వం, స్ఫూర్తి. ఆయన కృషి వలన యువతలో క్రీడాప్రేమ, వ్యక్తిగత శక్తి, విజయం సాధించే సామర్థ్యం పెరుగుతుంది. దసరా శుభాకాంక్షలు మరియు ప్రార్థనలు ఈ పవిత్ర దినాన, ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం, సౌఖ్యం నిండి, అమ్మవారి దయా కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రసరించాలని మనసారా కోరుకుంటున్నాము. సమాజంలో ఐకమత్యం, స్నేహభావం, సహకారం పెరిగి, ప్రతి కుటుంబం ప్రేమ, ఆనందం, శాంతితో నిండిపోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేస్తూ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్, కేర్ హెల్త్ సీనియర్ అడ్వైజర్ రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కరాటే వేణు

# దుర్గాదేవి మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు





పెద్దపల్లి, నియోజకవర్గ అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)

దేవినవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రోజున పెద్దపల్లి మండలంలోని చీకురాయి గ్రామంలో పట్టణ కేంద్రంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండల వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి పెద్దపల్లి పట్టణంలో త్రిశుల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గంగహారతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యేను అనంతరము దుర్గామాత మండపాల నిర్వాహకులు ఎమ్మెల్యే విజయ రమణారావును ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో భవానీ దీక్షాపరులు, భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక లో వైభవంగా సాగిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర..

- వాడవాడనా మంగళ హారతులు పట్టిన భవాని భక్తులు..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 1 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని 26 గ్రామాలలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా సాగాయి. బుధవారం నవరాత్రులు ముగి యడంతో దుర్గామాత మండపాల వద్ద అమ్మవారి లక్కీ డ్రామా నిర్వహిం చారు. అనంతరం దుర్గామాతను నిమజ్జన శోభాయాత్రకు నూతన వస్త్రులతో, పుష్పాలతో అలంకరించి, ట్రాక్టర్లను అలంకరించి గ్రామ పురవీధుల గుండా వెళ్ళగా, గ్రామ ప్రజలు మంగళహారతులు పడుతూ, టెంకాయ కొడుతూ, అమ్మవారి ప్రసాదాన్ని తీసుకుంటూ, అమ్మవార్లను వేడుకున్నారు. అమ్మవారి ముందు అక్కా చెల్లెలు ఆటపాటలతో అదరగొట్టారు.డీజే పాటలతో, ఆట పాటలతో, యువకులు డ్యాన్సులతో, అమ్మవారి శోభాయాత్రను కన్నుల పండుగగా జరుపుకున్నారు.ఈ నిమజ్జన శోభాయాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు,భవానిమాలధారణ స్వాములు, మహిళా భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు"రెయిన్ కోట్"లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయములో బుధవారం పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా మున్సిపల్ పారి శుధ్య కార్మికులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా రేడియం అప్రాన్లు రెయిన్ కోట్ లు పంపిణీ చేయడం జరిగినది.మున్సిపల్ నీటి సరఫరా సిబ్బందికి ఫీల్డ్ స్టాఫ్ కు రేయిన్ కోట్లు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మిణుపాల ప్రకాష్ రావు,సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మున్సిపల్ మాజీ చైర్మెన్ గాజుల లక్ష్మీ- రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత-కృష్ణ పుర ప్రముఖలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ,జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయా నికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షిం చారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు. అందరూ శాంతి యుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చ్ బిషప్ (తండ్రిగారైన ) షకీలి, ప్రకాష్ ని మర్యాదగాపూర్వకంగా కలిసిన

- టీజేఎంయు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, రోమన్ క్యాథలిక్ చర్చి నందు,ఫాదర్ గిల్బర్ట్ గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా, వారికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి బి షాప్, షకీలి ప్రకాష్ ని మర్యాదగాపూర్వకంగా కలిసి వారి దీవెనలు తీసుకున్న, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్ మాట్లాడుతూ, బిషప్ కలిసి మీ దీవెనలు మాకు ఎల్లవేళలా ఉండాలని, మా కుటుంబాన్ని మీరు దీవించాలని, ఆ దేవాది దేవదూత అయిన మరియమాతని,వేడుకొనుచున్నాను, ఈ యొక్క కార్యక్రమంలో, జనరల్ కమిషనర్, ఫాదర్ సెయింట్ మేరీ సిస్టర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ కే వి పి ఎస్ నాయకులు



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 1

అమరచింత మునిసిపాలిటీ కేంద్రానికి చెందిన విద్యార్థినిలు అంకిత మాధురి మంగళవారం విడుదలైన నీట్ ఎంపీపీఎస్ ఫలితాల్లో సత్తా చాటారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థినీలు ఎంపీపీ ఎస్ లో చెత్త చాటడంతో బుధవారం అమర్చిత పట్టణంలోని వారి నివాసాలలో విద్యార్థి నీళ్ళను కెవిపి ఎస్ టిఆర్ఎస్ నాయకులు శాలువాపూర్ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు అజయ్ శ్యాంసుందర్ బిఆర్ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్, రాజేంద్ర సింగ్ మాట్లాడుతూ బీడీ కార్మికుల కుటుంబాల్లో జన్మించిన ఈ విద్యార్థినిలు అత్యున్నత స్థాయికి ఎదగడానికి తమ వంతు సహకారం ఇస్తామని అన్నారు. విద్యార్థినీలను సన్మానించిన వారిలో కెవిపిఎస్ టిఆర్ఎస్ నాయకులు విజయ్ శ్యాంసుందర్ కెవిపిఎస్ రవి. ఎస్.ఎ రాజు నరసింహులు గౌడు జింక రవి

## జాతీయ సేవారత్న అవార్డు గ్రహీతకు సన్మానం



లక్షెట్టిపేట, అక్టోబర్ 01,తెలంగాణ పత్రిక:

సమాజంలో వివిధ రంగాలలో సేవలందించినందుకు గత నెల 15న విజయవాడలో మదర్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మదర్ సర్వీస్ సొసైటీ జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న న్యాయవాది రెడ్డిమళ్ల ప్రకాశంను ఇటీవల ఆర్టీసీలో అసిస్టెంట్ డీపో మేనేజర్గా రామిళ్ల మురళిలను బుధవారం పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో లక్షెట్టిపేటలో సన్మానం చేసారు. ఈ సంధర్భంగా పలువురు వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు కుడెల్లి అశోక్ న్యాయవాది కొమ్మిరెడ్డి సత్తన్న,కొండాజీ శ్రీనివాస్,అంకతి రవికుమార్, సి.హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కర్రీ నర్సయ్య మృతి బాధాకరం మండల అంబేద్కర్ యువజన సంఘం

మంగపేట,అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక)



ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కర్రీ నాగేంద్రబాబు తండ్రి నర్సయ్య దశ దిన కర్మలకు హాజరైనారు వారి తండ్రి ఆత్మ శాంతించాలలి మంచికి మారుపేరు సహనసిలి మానవత్వం పెద్దరికం ముక్తిబావించిన వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయలతో స్థానం పొంది ప్రజలకు ఆదర్శంనిలసినారు మీ పవిత్ర ఆత్మకు శాంతి చేరాలని కోరుకుంటున్నాం అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కర్రీ శ్యాంబాబు కర్రీ శ్రీనివాస్,బియ్యం శ్రీను,మంచాల నాగేంద్రబాబు, నిమ్మగడ్డ ప్రవీణ్, ఈసంపెల్లి సురేందర్,ఉగ్గుమల్ల గణేష్, మైప శేంకర్, జగ్గం సోమయ్య, ప్రవీణ్, స్నేహ, కేశవరావు,తదితరులు హాజరైనారు

# బిఆర్ఎస్ “డోకా హామీ” కార్డులను ప్రవేశ పెడుతాం

- హరీష్ రావు చేసిన మోసాలు ప్రజల్లోకి తీసుకెళతాం
- ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు
- అభివృద్ధి ,సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకీ శ్రీరామ రక్షా
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):

గత పది సంవత్సరాలు అధికారులోకి రావడానికి బిఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నమ్మి రెండుసార్లు అధికారాన్ని కట్టబెడితే ఏ విధంగా రాష్ట్రాన్ని దోచుకున్నారో ,ఏ విధంగా హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారో అన్నింటిని సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రతి ఓటరుకు “బిఆర్ఎస్ డోకా కార్డు” లను పంచుతామని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. బుధవారం నాగరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులూ రెండు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ.. ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు హరీష్ రావు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు హరీష్ రావు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. 1. ప్రతి దళితుడికి మూడెకరాల భూమి 2. ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 3. రైతులకు ఉచిత ఎరువు 4. ప్రతి పేద దళితులకు దళిత బంధు 5. ప్రతి కుటుంబానికి రేషన్ హామీ 6. ప్రతి ఇంటికొక్క వుద్యోగం 7. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 8. ప్రతి గొల్ల కురుమలకు గొర్రెల పంపిణి 9. ప్రతి బీసీ కి బిసి బందు 10. దళిత ముఖ్యమంత్రి అంటూ మోసంతో పాటు పలురకాల 420 హామీలు ప్రగల్భాలు పలికి బిఆర్ఎస్ గద్దెకెక్కి ప్రజలను ముంచి , ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే పార్టీకే దక్కిందన్నారు. అంతే కాకుండా చిన్నకోడూరు మండల పరిధిలో రెండు ప్రాజెక్ట్ లు ఉంటే ఒకే ప్రాజెక్టుకు రెండు రకాల పరిహారాలు హరీష్ రావు ఎందుకు ఇప్పించిండో ప్రజలకు చెప్పి ఓటు అడగాలన్నారు. ప్రాజెక్టులు ఉండి ప్రతి చెరువుకు నీరు వచ్చే విధంగా కాలువలు ఎందుకు తవ్వలేదో చెప్పి ఓట్లు అడుగాలన్నారు. అంతే కాకుండా పూర్తి స్థాయిలో భూములు కోల్పోయిన రైతులకు ఆర్ అండ్ ర్ ప్యాకేజ్ ఎందుకు ఇప్పించలేదో చెప్పి ఓట్లు అడగాలన్నారు. సిద్దిపేట ఎల్లమ్మ టెంపుల్ నుండి ఇల్లంతకుంట రోడ్డు శంకుస్థాపన చేసి 6 సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి చేయనందుకు ప్రజలు నరకయాతన అనుభవిస్తూన్నా... ఎందుకు పూర్తి చేయిస్తలేరో హరీష్ రావు ప్రజలకు జవాబు చెప్పలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన పథకాలు , అభివృద్ధి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ బాకీ హామీ డ్రామాలు ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి నర్సింలు ,కోరిమి రాజు , పిఎసిఎస్ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి , బర్ల స్వామి , మీసం రాజు , కోడెల నాగరాజు , సురేష్ , కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డెం వారి ఓణీల పంచె కట్టు వేడుక హాజరైన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ప్రతి కుటుంబంలో ఆచారాలు, సంప్రదాయాలకు ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. వాటిలో భాగంగా జరిగే ఓణీల, పంచకట్టు వేడుకలు ఆ కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి. అలాంటి వేడుకనే ఇటీవల రెడ్డెం కుటుంబం ఘనంగా నిర్వహించింది. రెడ్డెం రాంభూపాల్ రెడ్డి – సరస్వతి దంపతుల కుమార్తె మేఘనరెడ్డి మరియు కుమారుడు అఖిల్ రెడ్డి లకు సంబంధించిన ఓణీల, పంచకట్టు వేడుక ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని పద్మశ్రీ వనజీవి రామయ్య ఫంక్షన్ హాల్ లో విశేషంగా జరిగింది. వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరినీ అలరించేలా సాంప్రదాయ పద్ధతిలో కార్యక్రమం నిర్వహించబడింది. ప్రత్యేక అతిథుల హాజరు ఈ వేడుకకు రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి తన సతీమణి నలబోలు సౌమ్య రెడ్డితో కలిసి విచ్చేసి, చిన్నారులను ఆశీర్వదించారు. కుటుంబ ఆనందంలో భాగస్వాములైన వీరు, ఆ వేడుకను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చారు. పాల్గొన్న ప్రముఖులు ఈ సందర్భంలో నలబోలు జనార్దన్ రెడ్డి, ఎలుగోటి వెంకటరెడ్డి, ఎలుగోటి జానిరెడ్డి, ఎలుగోటి రాజశేఖర్ రెడ్డి, ఎలుగోటి ఆదినారాయణ రెడ్డి, ఎలుగోటి సైదిరెడ్డి, ఎలుగోటి అశోక్ రెడ్డి, అనుముల మహేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఆళ్ల నరేష్, శీలం పుల్లారెడ్డి, శీలం వెంకట్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున హాజరై వేడుకకు మరింత ఆకర్షణ కలిగించారు. బంధుమిత్రులు, స్నేహితులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. సంప్రదాయ వైభవం కుటుంబ ఆనందం ఓణీల, పంచకట్టు వేడుకలు తెలుగు సంప్రదాయంలో పిల్లలకు సంస్కార బోధనతో పాటు కుటుంబ బంధాలను బలపరిచే ఉత్సవాలుగా గుర్తింపు పొందాయి. రెడ్డెం కుటుంబం కూడా అదే సంప్రదాయాన్ని పాటిస్తూ, అత్యంత శ్రద్ధతో ఈ వేడుకను నిర్వహించింది. అతిథుల రాకతో, పిల్లల చిలిపి ఆటపాటలతో, పెద్దల ఆశీర్వాదాలతో ఫంక్షన్ హాల్ ఆనందోత్సాహాలతో కళకళలాడింది. ఒక మధుర జ్ఞాపకం ఈ కార్యక్రమం కుటుంబానికి, బంధువులకు, స్నేహితులకు ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలింది. కుటుంబ సభ్యులు సత్సంగంలో కలసి ఆనందించటం, పిల్లలకు సంప్రదాయ పరంగా ఓణీల, పంచకట్టు కట్టించడం వంటి సాంస్కృతిక క్షణాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





- మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ శాసన సభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో, గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కలకత్తా తండా మాజీ వార్డు మెంబరు వాంకుడోత్ సరోజ శ్రీనివాస్ లకు, అదేవిధంగా గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన వంశీ కి, శివాలయం వీధి జక్కుల సారయ్య కు 22,500 రూపాయల, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలమందల శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ వాంకుడోత్ శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనె శోభన్, చెప్పట్లా రాము, హెచ్ మనోజ్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చక్రధర్ గౌడ్ ఉదారత

నంగునూరు, అక్టోబర్1(తెలంగాణ పత్రిక):



దుర్గాభవాని మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ చీరలను అందించారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామానికి అందించిన సేవలకు చిరు కానుకగా ఈ చీరలను చక్రధర్ గౌడ్ పంపిణీ చేశారని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ప్రతినిధి గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్ చెప్పారు. ఈ చీరలను బుధవారం శివప్రసాద్ గౌడ్ అమ్మవారి మండపం వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంకణ ధారణ భక్తులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# స్థానిక ఎంపీటీసీ .జడ్పీటీసీ. ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం

తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూలు జిల్లా చారగొండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆదేశాల మేరకు చారకొండ మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికలలో బిజెపి పార్టీ కి పోటీకి సిద్ధం గా ఉంది అని ఆయన అన్నారు. అత్యంత కీలకం బిజెపి పార్టీ ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు బీజేపీ పార్టీ పైనే ఉన్నాయి.కాబట్టి బిజెపి పార్టీ ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం, ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి పార్టీ



చేసిన అభివృద్ధి పనులను చెప్పి బిజెపి పార్టీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలి. ప్రజలకు బిజెపి పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అభ్యర్థులు ప్రజలకు అండగా ఉండాలి. ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారు, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. బిజెపి పార్టీ కి కష్టపడితే విజయం మనదే బడుగు బలహీన వర్గ పేద మధ్య తరగతి ప్రజలకు సేవ చేయడమే బిజెపి పార్టీ లక్ష్యం స్థానిక ఎలక్షన్లో సత్తా చాటుదాం పెద్ద ఎత్తున విజయం సాధిద్దాం అని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చెలమోని కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు హరిబాబు, వేణు శర్మ, మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్, శంకర్ . తిరుమల లావణ్య, మహేష్ రెడ్డి .ఎదిరే రవీందర్, రవి. చంద్రారెడ్డి, పెద్దిరాజు . నరేష్ . పూల్ సింగ్, మల్లేష్, రాములు. సైదులు. రఘు. మహేందర్ . జంగయ్య .తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

-కలెక్టర్ కు పూల మొక్కను అందచేసి శుభాకాంక్షలు తెలిపిన లాయక్ పాషా

రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హరితను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా,ప్రధాన కార్యదర్శి సామల గట్టు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి



మామగారి మహమ్మద్ అజీమ్,కోశాధికారులు అందె దేవేందర్,సయ్యద్ కలీం లతో పాటు జర్నలిస్టులు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కార్డుల అంశాల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్,కార్యవర్గం,ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మరియు కార్యవర్గం,ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంపత్ కుమార్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయాలి

-ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలో తీసుకువెళ్లండి

-ఎమ్మెల్యే జారే

ములకలపల్లి అక్టోబర్ 01 తెలంగాణ పత్రిక

ములకలపల్లి మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలపై స్పష్టమైన దిశానిర్దేశం



చేశారు పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని గ్రామ స్థాయిలో ప్రజలను సమన్వయ పరుస్తూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు కాంగ్రెస్



పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుర్రం జయసుధ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగళ్ళ వెంకటేశ్వరరావు గాడి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్పార్టీ నాయకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ మార్గమే శాంతి మార్గం ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం

ఇల్లంతకుంట అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తిగా కరీంనగర్ జిల్లా కళాశాల విద్యార్థి ప్రముఖ్ మాటూరి లింగమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో విజయదశమి రోజున ప్రారంభమైందని, 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు.విజయదశమి అధర్మంపై ధర్మం గెలిచిన రోజుగా చరిత్రలో నిలిచిందని, సమాజానికి శాంతి కావాలంటే ప్రతి ఒక్కరిలో శక్తి సముపార్జన చేయాలని, ధర్మ మార్గాన్ని అనుసరించడం ద్వారా మాత్రమే సమాజం శాంతి మార్గంలో నడుస్తుందని చెప్పారు.శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజుల్లో గ్రామాలలో శాఖలు, జనజాగరణ, హిందూ



సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్టాత్మక వ్యక్తుల సమ్మేళనాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లలో అయోధ్య రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, తిరుమల ఏడుకొండల పరిరక్షణ, రామసేతు రక్షణ వంటి విజయాలు సాధించిందని గుర్తు చేశారు.వరదలు, తుఫానులు, భూకంపాల వంటి విపత్తుల సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే యుద్ధ కాలంలో సైనికులకు సహకారం అందించడం ద్వారా ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా నిలిచిందని తెలిపారు.సమాజంలో కుల, వర్గ, మత భేదాలు లేకుండా సామాజిక సమరసతతో జీవించడం, పౌర విధులు నిర్వర్తించడం, స్వదేశీ వస్తువులను వినియోగించడం, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ విలువల కాపాడుకోవడం వంటి పంచ పరివర్తన సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పరి రామచంద్రం, ఖండ కార్యవాహా తాటిపల్లి మహేష్, వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, సేవా ప్రముఖ్ బొల్లం ధనంజయ్, ఉపమండల ప్రముఖ్ సార శశికాంత్, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ రావు, నార్ల రాంకిషన్, ఈదుల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి:ఎస్ఐ

నార్సింగి అక్టోబర్ 01 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల ప్రజలు దసరా పండుగలను శాంతియుత ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ సృజన కోరారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు,పోలీసు అధికారులకు సిబ్బందికి, మరియు మీడియా మిత్రులకు విజయ దశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.దసరా పండుగ అందరి



జీవితాల్లో విజయాలు సమకూర్చాలని చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు ఎస్సై సృజన తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు,కుంటలు,వాగులు నిండుగా ఉన్నాయని దసరా పండుగ అనంతరం దుర్గామాత విగ్రహ నిమజ్జనాలు చేస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిమజ్జనాలు జరుపుకోవాలని అన్నారు. మండలంలో శాంతి పరిరక్షణకు పండుగను శాంతియుత వాతావరణం లో నిర్వహించడానికి మండల ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు.శాంతి భద్రతకు విఘాతం కలిగించినా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించబోమని ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

-చక్రధర్ గౌడ్ ఉదారత



నంగునూరు, అక్టోబర్1(తెలంగాణ పత్రిక):

దుర్గాభవాని మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ చీరలను అందించారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామానికి అందించిన సేవలకు చిరు కానుకగా ఈ చీరలను చక్రధర్ గౌడ్ పంపిణీ చేశారని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ప్రతినిధి గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్ చెప్పారు. ఈ చీరలను బుధవారం శివప్రసాద్ గౌడ్ అమ్మవారి మండపం వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంకణ ధారణ భక్తులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయం విశేష పూజలు

మఠంపల్లి, అక్టోబర్ 1(తెలంగాణ పత్రిక)



మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వార్లకు ఉదయం 8:30 ని. మి. లకు విశేష అర్చన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12:00 లకు ఆయుధ పూజ కార్యక్రమం ఉంటుంది సాయంత్రం 4:30 ని.మి.లకు శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారు ఘనంగా మేళతాళాలు మంగళవాయిద్యాలతో కనుల పండువగా ఊరేగింపుగా జెమ్మిచెట్టుకు బయలుదేరుతారు. తిరిగి దేవాలయ ప్రాంగణంలోకి ప్రవేశం అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ ఉంటుంది కావున గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ చైర్మన్ సింగారపు సైదులు, పాలక వర్గం, కార్యనిర్వహణ అధికారి శంభిరెడ్డి తెలిపారు.

## మేము ఈ గ్రామంలో పుట్టడమే నేరమా

సంగారెడ్డి అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



ఈ గ్రామాల్లో పుట్టడమే మేము చేసిన తప్పా. మా గ్రామంలో 220 మంది దళితులు ఉన్న ఒక్క ఎస్సీ వార్డు మెంబర్ కూడా రిజర్వేషన్ రాకపోవడం విడురంగా ఉంది అన్ని రాయికోడ్ మండలం మహాబాత్పూర్ గ్రామానికి చెందిన ఎల్గోయి ప్రసాద్ వాపోతున్నారు . రాజకీయాల్లో ముందుకు రావాలని మాకు ఎంతో ఆశగా ఉంది. అయితే గ్రామాల్లో ఒక్క అనుకూలమైన రిజర్వేషన్లు రాకపోవడంతో రాజకీయం అంటేనే నిరాశకు గురవుతున్నాం. మా గ్రామంలో సర్పంచ్ పోటీలో పాల్గొనే అవకాశం లేదా.. అసలు మా ఊరిలో దళితులు రాజకీయం చేసేందుకు అర్హులు కారా?. గ్రామాల్లో రాజకీయం చేయాలని ఎంతో ఆశ వున్నప్పటికి రిజర్వేషన్ సహకరించకపోవడంతో ఏం చేయలేకపోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.లేదంటే ఎలక్షన్స్ ను బైకట్ చేస్తాము అన్ని సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మహాబాత్పూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## - పాల్గొన్న ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 1



అశ్వారావుపేట మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం లో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చాలా విలువైనదన్నారు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని ప్రతి ఆరోగ్యవంతుడూ సమయానికి రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలు రక్షించబడతాయన్నారు. అదే విధంగా లయన్స్ క్లబ్ లో గతంలో విశిష్ట సేవలు అందించిన పెద్దలను ఘనంగా సన్మానించారు. పిల్లల కోసం లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ఎమ్మెల్యే జారే ప్రారంభించి చిన్నారులు ఆనందంగా ఆడుకునే వాతావరణం కల్పించినందుకు లయన్స్ క్లబ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మా కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మా రాంబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, లయన్స్ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## విద్యుత్ షాక్‌తో విద్యుత్ ఉద్యోగి మృతి





హుజురాబాద్ అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ శివారులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో దుర్ఘటన చోటు చేసుకుంది. ఆర్టీజియన్ గ్రేడ్-2 అసిస్టెంట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బోడ శంకర్ రెడ్డి (40) ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందారు. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి బుధవారం సబ్‌స్టేషన్ బోర్నపల్లి లో పనులు చేస్తుండగా విద్యుత్ స్తంభంపై ఎక్కిన క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించారు. మృతుడికి భార్య స్వాతి , ఇద్దరు కుమారులు రామ్ చరణ్,బబ్లూ ఉన్నారు. ఆర్టీజియన్ ఉద్యోగి అకాల మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరుపుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**-సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,**

సత్తుపల్లి, అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)





తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా చేసుకునే ఈ దసరా పండుగను తెలుగు ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని, ప్రజలందరికీ విజయం, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు తెలిపారు.ు

## అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వినతి

మంగపేట,అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కకు 2152 అతిధి అధ్యాపకుల సంఘం ములుగు జిల్లా నాయకుడు కురిమిళ్ళ శ్యామ్ వినతి పత్రాన్ని అందించారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలానికి వచ్చిన సీతక్కను కలుసుకుని కాంట్రాక్ట్ అధ్యాపకుల బదిలీలు మరియు ఇటీవల జరిగిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకం వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలని కోరడంతో పాటు పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు విన్న సీతక్క సానుకూలంగా స్పందించారు. అతిథి అధ్యాపకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని సీతక్క హామీ ఇచ్చారు.

## ఘనంగా ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పుట్టినరోజు వేడుకలు



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 1 ( తెలంగాణ పత్రిక )

భారతీయ జనతా పార్టీ శాసనమండలి సభ్యులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పుట్టినరోజు వేడుకలు పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలో ఘనంగా పార్టీ శ్రేణులు అభిమానులు.ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తరువాత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు .. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు కావేటి రాజగోపాల్ , పూరెల్ల రాజేశం, బైరెడ్డి సాగర్ , ఈర్ల శంకర్ మొగిలి,చింతపండు సచిన్,గదాసి సతీష్, మధుకర్, దామోదర్ కిరణ్, అనుమాల శ్రీనివాస్, పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమ వందనాలతో

**-మానుకోట ప్రజల జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టి బాబుకు ఘన నివాళి**

వరంగల్ జిల్లా అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పి దళిత ప్రజా సంఘాల జేఏసీ నర్సంపేట టౌన్ రామ్ నగర్ బస్తీ. 1బి10బి2025బిబుధవారం రోజున లోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి దళిత . ప్రజాపసంగాల జేఏసీ ఆధ్వర్యంలో జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబు కి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం వారి నీ ఉద్దేశించి ప్రజా సంఘాల ప్రతినిధులు దళిత రత్న కల్లెపెల్లిప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్.ఎంఎస్పి జాతీయ ప్రతినిధి డాక్టర్ వెంకటేశ్వర్లు సోమిడిఅంజన్ రావు.. కనుక రాజేంద్ర ప్రసాద్ . కోటా డేవిడ్ తడుగులవిజయ్. వాగ్యకారుడుజయరాజన్న. అందే రవి డి పి టి పి ఎస్ జాతీయ అధ్యక్షులు గార్లు మాట్లాడుతూ..



మానుకోట జర్నలిస్టు యోధుడు చిట్టిబాబు గొర్రె స్నేహశీలి. ఆత్మీయ బంధువు పుట్టి పెరిగింది నర్సంపేట టౌన్. జీవితం మొదలైన మూలానికి మరణించే సమయానికి ఎక్కడ పోలిక లేదు. అంతా వారి స్వయంకృషి. దళిత మాదిగ కులము నిరుపేద



జీవితం ప్రారంభించి. నిబద్ధత. నిజాయితీ వలనే మానుకోట జిల్లా ప్రజలకు . ఆంధ్రప్రభ జిల్లా స్టాపర్ గా 25 సంవత్సరాలుగా తన జనరల్ లిస్టు గా ప్రజా సమస్యలను వెలుగు వెలుగులోకి తెచ్చిన మంచి జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబు.ఘనవినివాళి అర్పించిన ప్రతినిధులు. అశోక్ . సింగారపుబాబు . అనిల్ ఆనందు వీరేశం శివ. సందీప్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక ఉద్యమ

# 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలకు బుద్ధి చెప్పాలి

**- భారాస అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**- భారాస సమన్వయ సమితి సభ్యులు లోలం శ్యాంసుందర్, కిరణ్ కొమ్రేవార్, విలాస్ గాదేవార్**

లోకేశ్వరం అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో భారాస కార్యకర్తలు ఇంటింటికి తిరిగి 'కాంగ్రెస్ బాకీ కార్డు'లను చూపించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్, డాక్టర్ కిరణ్ కొమ్రెవర్, విలాస్ గాదెవర్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పిప్రి గ్రామంలో జరిగిన



క్షేత్రస్థాయి కార్యకర్తల సమావేశానికి వారు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంబించాల్సిన వ్యూహాలను, ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరుని ప్రజలకు వివరించేలా కార్యకర్తలకు దిశా,నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ.. జడ్పిటిసి స్థానంతో పాటు మండల ఎంపీపీ పదవిని కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ



కార్యక్రమం లో లోకేశ్వరం మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, బాసర మండల కన్వీనర్ శ్యామ్, కుంటాల కన్వీనర్ దత్తు,జోర్పూర్ మాజీ సర్పంచ్ దిగంబర్,సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి గా ఎంపిక

**-ఎంపిడిఓ గా ఎంపికైన చిప్ప గణేష్ కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు**

**-గ్రూప్ 2 లో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ కు కలెక్టర్ అభినందనలు**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 01 ( తెలంగాణ పత్రిక )

సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్ద పల్లి



జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.

# నిత్య ప్రసాదాలకి 70,116 రూపాయలు అందజేత

**-బహుకరించిన పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ కుటుంబ సభ్యులు**

**-పోట్రు ప్రవీణ్ ను ఘనంగా సన్మానించిన కమిటీ సభ్యులు**

కల్లూరు అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక):

మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజరు రోడ్ లో శ్రీదేవి శరన్నవ రాత్రులలో భాగంగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవి శరన్నవరాత్రుల బతుకమ్మ సంబరాల సందర్భంగా స్వామి వారికి నిత్య ప్రసాదాలు నిమిత్తం 70,116 రూపాయలు పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రవీణ్ మరియు కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా ఆహ్వానించి కమిటీ సభ్యులు శాలువాలతో పోట్రు ప్రవీణ్ ను ఘనంగా సన్మానించారు.



ప్రతియేటా పెనుబల్లి, కల్లూరు తదితర మండలాలలో ఆలయ కమిటీ భక్తుల కోరిక మేరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తన స్వగ్రామమైన యర్రబోయినపల్లిలో నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉంటూ ఆపదొచ్చినప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోట్రు ప్రవీణ్ ప్రవీణ్ అభిమానులు,శ్రీదేవి శరన్నవరాత్రులు కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నరసమ్మకు నివాళులర్పించిన మట్టా దయానంద్

సత్తుపల్లి, అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామానికి చెందిన కీ.శే. రాలు పర్సా సరసమ్మ దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై, వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# కూసుమంచి రామాలయంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ

కూసుమంచి అక్టోబర్ 01,(తెలంగాణ పత్రిక )అక్టోబర్ 1

కూసుమంచి మండల కేంద్రంలో రామాలయం సెంటర్ నందు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సాంప్రదాయ పండుగ విజయ దశమి, సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అమ్మవారి విగ్రహం వద్ద బుధవారం, భక్తులకు అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌడవరపు రమేష్, కొత్తూరి కిషోర్,చౌడవరపు కిరణ్ కుమార్ (బాజీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం ఎంతో పవిత్రమైనదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంద వెంకటేష్, వీపూరి విజయ్,బుర్ర వెంకటేష్, మక్కపల్లి వినయ్,మధు, శ్రావణ్, విజయ్ పాల్ రెడ్డి, రామకృష్ణ,తంగెళ్ల నాగరాజు,సన్నీ ,సాగర్, ప్రవీణ్ ఉన్నారు. అర్చకులు దేవులపల్లి శేషగిరి శర్మ, బేలిగిని ప్రదీప్ కుమార్, శరత్ కుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని, పర్యావరణానికి మేలు చేసే పూలతో చేసే ఈ వేడుక ప్రకృతిని కాపాడే ప్రాముఖ్యతను తెలుపుతుందన్నారు. రాష్ట్ర ఆడబిడ్డల ఆరాధ్యదేవత అయిన గౌరి దేవిని పూలతో అలంకరించిన బతుకమ్మతో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాటలు పాడుతూ,నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుందని, మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనంగా ఉందని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని,బతుకమ్మను వెయ్యేళ్లుగా తెలంగాణలో జరుపుకుంటున్నారని ఇది తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా నిలిచిందనీ, బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ అని ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి, మహిళలు సమూహంగా పాటలు పాడుతూ ఆడిపాడడం ద్వారా ఐక్యతను, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తుందని అన్నారు.ప్రతిరోజూ అందరు కలిసి బతుకమ్మను ఆడుతూ పాటలు పాడి పండుగను ఆనందంగా జరుపుకున్నారనీ తెలిపారు.





# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు

-మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు

-పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 1 ( తెలంగాణ పత్రిక )

సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబంధించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయనిగతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్ట్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించారు. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి







-రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో....

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ -I ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ - IIఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు. ములుగు జిల్లా నందు గ్రామ పంచాయతీ ఫేజ్– 2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ– 3 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని వివరించారు. నవంబర్ 8న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మొదటి, రెండవ విడతలలోనూ ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం పోలింగ్ రోజునే మధ్యాహ్నం 2.00 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఓ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఎస్ పి రవీందర్, డీపీఓ దేవ్ రాజ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మీ కొర్లపాటి చిరంజీవి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



దసరా పండుగ జిల్లా ప్రజలకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ దసరా పండుగ చేసుకోవాలని మీ జీవితాలలో కొత్త విలువలతో నింపాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి.

## విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ నలబోలు బ్రదర్స్

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



భారతీయ సాంప్రదాయంలో సత్యం ఎల్లప్పుడూ అసత్యంపై, ధర్మం అధర్మంపై, మేలుకి చెడుపై సాధించే విజయానికి ప్రతీకగా నిలిచే పండుగే విజయదశమి. నవరాత్రుల ఘనోత్సవం అనంతరం వచ్చే ఈ పండుగకు దేశమంతా ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. అమ్మవారి ఆరాధనలో గడిపిన తొమ్మిది రోజుల తర్వాత, పది వ రోజు అయిన ఈ విజయదశమి పర్వదినం శుభాన్ని, శాంతిని, విజయాన్ని అందించే పవిత్ర దినంగా భావిస్తారు. ఈ రోజు మహిషాసుర మర్దిని దుర్గాదేవి చెడుపై గెలిచి ధర్మానికి స్థిరపడి నిలిచిన ఘట్టం మనకు ధైర్యం, ఆత్మవిశ్వాసం, విజయం సాధించగల శక్తిని నేర్పుతుంది. రామాయణంలో శ్రీరాముడు రావణాసురుని సంహరించిన సందర్భం కూడా విజయదశమి ప్రాధాన్యాన్ని మరింత వెలుగులోనికి తెస్తుంది. అందుకే ఈ పర్వదినం మనలోని చెడు అలవాట్లు, అనుమానాలు, నిరాశలను తొలగించి మంచి ఆలోచనలు, సానుకూలత, నూతన ఆశలను నింపుతుంది. ఈ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి దయా కటాక్షాలతో ప్రతి ఇంటిలో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సంతోషం నిండాలని, సమాజంలో ఐకమత్యం, స్నేహభావం పెరిగి, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు తథ్యం కావాలని కోరుకుంటున్నాము. బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ విజయదశమి శుభాకాంక్షలు నలబోలు బ్రదర్స్ నలబోలు సైదిరెడ్డి అభినవ్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆర్.బిజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎల్ఐసి ఎం.డి.ఆర్.టి ఏజెంట్, కేర్ హెల్త్ ప్లానర్ నలబోలు అశోక్ రెడ్డి సాయి మెడికల్స్, పోలేపల్లి – గోళ్ళపాడు

## జై భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్




సదాశివపేట,అక్టోబర్ 1,(తెలంగాణ పత్రిక )

దేవి నవరాత్రులలో భాగంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద జై భవాని యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. దేవి నవరాత్రుల భాగంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద శ్రీకేతకి సంగమేశ్వర ఆటో ఫైనాన్స్ వారి సౌజన్య తో అన్న దాన కార్యక్రమని నిర్వహించడం జరిగింది. కార్యక్రమనికి ముఖ్య అతిధి గా స్టానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మరియు ఫైనాన్స్ సభ్యులు సరాప్ చంద్రయ, తాటికొండ కాశినాథ్, డిదిగే ప్రవీణ్ మాశెట్టి ప్రకాశం, మాజీ కౌన్సిలర్స్ చింత గోపాల్,సాతాని శ్రీశైలం, చింత సాయి నాథ్, పూజారి సర్వోత్తమ శర్మ, జై భవాని యూత్ అధ్యక్షులు శంకర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఆకుల శివ కుమార్ ,కటకం కిరణ్, సంగన్న, రాచన్న స్వామీ,మునిపల్లి నాగు, చింటూ స్వామీ, చిన్న, మలేషం అవుసలి సుధాకర్, , కనక ప్రవీణ్ ఆకుల వీరు చందు, పాల్గొన్నారు.

## బోడియ తండ దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



అక్టోబర్ 1 కొనిజర్ల తెలంగాణ పత్రిక



కొనిజర్ల మండలం బోడియా తండ గ్రామ దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ వెంకన్న, విగ్రహ దాత ఒడిత్య నారాయణ దంపతులు, గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఒడిత్య భద్రకాళి, ఒడిత్య రంగారావు, భూక్య లాలు, దుర్గా భవాని యూత్. బానోత్ సాయి, ఒడిత్య శ్రీరామ్, తరుణ్ చందు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు.

## నవరాత్రోత్సవాలలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా



కల్లూరు అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక):

మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ,అన్నప్రసాద కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతూ పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా పండుగ సంతోషంగా జరుపుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పండుగలలో దసరా పండగ తమకు ఎంతో ఇష్టమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవి మాతా అలంకరణలో అమ్మవారి దర్శనం



గొల్లపల్లి అక్టోబర్ 01 తెలంగాణ పత్రిక

మండలంలోని భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో పదో రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. నలుపు రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన వడపప్పు పానకం, గారెలు సాయంత్రం పులిహోర, పాయసం, బెల్లం అన్నం నైవేద్యం సమర్పించారు. చిన్నారి చిట్టి తల్లులకు కౌమార పూజ, బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో పూజలు చేశారు. చిన్నారి ఆద్య భరతనాట్యం ఆకట్టుకుంది. శ్రీ దుర్గా దేవి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మన కుమార్ చిన్నారి ఆద్యకు సన్మానం చేసి, శ్రీ అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని అందజేశారు. సాయంత్రం కుంకుమార్చన పూజలు, అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, రూపేష్, సందీప్, ఆకాష్, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ సహకారంతో పేద ప్రజలకు పండుగ కానుక

పరకాల నియోజకవర్గం అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక



నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ సార్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ కానుక బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో వీరి యొక్క సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ శంకర్, ఎలక్ట్రిషన్ అక్బర్ సిబ్బంది సాంబయ్య, రమేష్ ,సాంబయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక):-



నియోజకవర్గ ప్రజలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.దుర్గామాత అనుగ్రహం కోసం నవరాత్రుల్లో 9 రోజులపాటు భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజించి,చెడుపై మంచి,దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అన్నారు.దసరా పండుగ ధనిక,పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరి మధ్య స్నేహభావాన్ని పెంపొందించి సమాజం ఐక్యమత్యంతో ఉండేలా చేస్తుందని పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో దసరా ఉత్సవాలను జరుపుకోవాలని,ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో,సిరి సంపదలతో తులతూగాలని ఆ కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలు,ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో ప్రపంచం వృద్ధాప్య దినోత్సవం సదస్సు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 1

ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచం వృద్ధాప్య దినోత్సవం పురస్కరించుకుని సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ వృద్యాప్య దినోత్సవం మన సమాజంలో వృద్ధుల హక్కుల పరిరక్షణ, శ్రేయస్సుపై దృష్టి సారించేందుకు గుర్తింపబడిన రోజని,వృద్ధుల అనుభవం సమాజానికి వెలకట్టలేని సంపద అని,వారిని వేరుపరచకుండా క్రియాశీల భాగస్వాములుగా చేర్చాల్సిన అవసరం ఉందని కోరారు.జిల్లా పెన్షనర్ సంఘం అధ్యక్షుడు ఎల్లా గంగారాజం మాట్లాడుతూ వృద్ధులు భారం కాదని, వారు బలం అన్నారు. వారి హక్కులను గౌరవించడం, అవసరాలను గుర్తించడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. వృద్ధాప్యంలో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు చికిత్స అంశంపై డాక్టర్



భీమనాతి శంకర్ మాట్లాడుతూ మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, గుండె సమస్యలు వంటి దీర్ఘకాలిక పరిస్థితులకు రక్షణ ప్రణాళికను రూపొందించుకొని ప్రతి ఒక్కరూ తమ వైద్యుడిని సంప్రదించాలని కోరారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రధర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో మనం తీసుకోవలసిన ఆహార అలవాట్లు ఆరోగ్యవంతమైన జీవితానికి కావలసిన పోషకాల గురించి వివరించడం జరిగింది.ప్రముఖ ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ సురేష్ పంబి మాట్లాడుతూ వృదాప్యంలో ఎముకల సంబంధి0చిన సమస్యలు సర్వసాధారణమని వాటిని ముందు జాగ్రత్తతో నివారించవచ్చని తెలిపారు. సమస్య ముందే గుర్తించి వాటి బారిన పడకుండా జాగ్రత్త పడడం ముఖ్యమని తెలిపారు. ఆర్థికపరమైన అంశాల గురించి ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ శేఖర్ సలహాలు సూచనలు అందించడం జరిగింది.మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం అంశంపై నరహరి దాస్ ప్రభూజీ మాట్లాడుతూ కుటుంబం, స్నేహితులు లేదా కమ్యూనిటీ సమూహాలతో సామాజికంగా చురుకుగా ఉండటం మానసిక శ్రేయస్సును కాపాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి వేడుకలు

-పాల్గొన్న పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 1 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూర్ గేట్ వద్ద పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు



మాట్లాడుతూసుదీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలు అందించిన రాజమల్లన్న ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్ గా,సర్పంచ్ గా, ఎంపీపీగా, ఎమ్మెల్యేగా , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా సేవలందించి ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్ జంగం కొమురయ్య కందుల అశోక్ పటేల్ , కారక మోహన్ రెడ్డి ,ఆసరి ఎర్రయ్య కొలిపాక వెంకటయ్య , కన్నపురం రాజు రెడ్డి , మేరా శంకరయ్య , తుమ్మల అరవిందు , కొలిపాక కనకయ్య , కర్ర శ్రీకాంత్ రెడ్డి , వంగరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తా.. ప్రణవ్

- శాలువాతో సన్మానించిన మైనారిటీ నాయకులు.
- మసీదులు,కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్,శాదిఖానకు నిధులు మంజూరు.
- మిఠాయిలు పంచి,అభివృద్ధికి మరిన్ని నిధులు కోరిన మైనారిటీ సోదరులు.

హుజురాబాద్ అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటి సోదరులకు అన్ని విధాల అండగా ఉంటుందని హుజూరాబాద్ నియోజకవర్గంలో



మసీదుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మైనారిటీ నాయకులతో అన్నారు.బుధవారం రోజున ప్రణవ్ నివాసంలో ఆయన్ను శాలువతో ఘనంగా సన్మానించి,మిఠాయిలు పంచుకున్నారు.నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మసీదుల అభివృద్ధి కొరకు 29లక్షల రూపాయలను మంజూరు చేపించిన ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## యూత్ ఏషియన్ పారా గేమ్స్ సెలెక్షన్ ట్రయల్స్‌లో బుధరావుపేట్ యువతా అథ్లెట్ లోకేష్ విశేష ప్రదర్శన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందనలు

నర్సంపేట అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, బుధరావుపేట గ్రామానికి చెందిన లోకేష్ యూత్ ఏషియన్ పారా గేమ్స్ 2025 కోసం జరిగిన ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్ లో ప్రదర్శించిన అద్భుత ప్రతిభను ప్రశంసించారు. ఈ ట్రయల్స్ సెప్టెంబర్ 27-28, 2025 తేదీలలో లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (%ూ్రాఖ%), పంజాబ్ లో ఇండియా తైక్వాండో సంస్థ నిర్వహించింది.అండర్ - 80 కేజీల పారా తైక్వాండో విభాగంలో పాల్గొన్న లోకేష్ , రెండవ స్థానం సాధించి, తాను కలిగిన ప్రతిభను చాటిచెప్పారు. ఆయనకు శిక్షణ అందించిన వారు పారా తైక్వాండో అసోసియేషన్ కు చెందిన



కోచ్ ఎల్లవుల గణేష్ యాదవ్ 2025 డిసెంబర్ మొదటి వారంనుండి రెండవ వారంలో జరగనున్న యూత్ ఏషియన్ పారా గేమ్స్ – దుబాయ్ లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అథ్లెట్ల ఎంపిక కోసం జరిగిన ఈ పోటీలలో లోకేష్ విజయవంతంగా shine చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ లోకేష్ విజయం నర్సంపేట నియోజకవర్గం గర్వించదగిన విషయం. ఇలాంటి ప్రతిభావంతులైన పారా అథ్లెట్లను మేము అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొనడానికి అవసరమైన మద్దతు అందిస్తాం, అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ పారా అథ్లెట్లకు మరింత ఉత్తేజాన్ని కలిగించే అంశమని, గ్రామీణ స్థాయిలో కూడా క్రీడా అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొనబడింది.

# ఎన్నికల హామీలను విస్మరించిన పాలక పార్టీల అభ్యర్థులను ఓడించాలి

-స్థానిక ఎన్నికల్లో వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పోటికి సిద్ధం

-బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి

-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, జిల్లా వ్యాప్తంగా అవకాశం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అలాగే ప్రజలు ప్రలోభాలకు గురి కాకుండా నీతి నిజాయితీ స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థులను ఎన్నుకునేందుకు సిద్ధపడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా




కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయని ఈక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రావడం ఆహ్వానించదగిందని గ్రామాల్లో ప్రజలు ఓటర్లు డబ్బు మద్యం లకు లొంగకుండా చిత్తశుద్ధి కలిగి అవగాహన కలిగిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయత్త0 కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి విస్మరించిన పాలక పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఎన్నికల ఆయుధంగా ఉపయోగించుకోవడం సిగ్గుచేటన్నారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమావేశాలు గురించి పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసి ఆమోదం కోసం పై కమిటీ పంపాలని కోరారు. గ్రామాల్లో పేరుకపోయిన సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న నాగెల్లి కొమురయ్య ఎల్లబోయిన రాజు గాజుల వెంకటయ్య మహమ్మద్ అల్లి సాబ్ బుడిమే సురేందర్ బత్తిని కుమారస్వామి కర్నే సాంబయ్య జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయఫౌండేషన్ ఆద్వర్యంలో వీల్ చైర్ అందజేత

**-ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణసాగర్..**

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 1 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం వల్బ పూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ మారముల్ల మంగమ్మ భర్త సమ్మయ్య ( ఆటో)పక్షవాతానితో బాధపడుతుండగా, ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు వీల్ చైర్ ను అందించడం జరుగింది. గడిచిన పది సంవత్సరాల నుండి ఆలయఫౌండేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ జిల్లాలలో



సేవాకార్యక్రమాలు చేస్తున్నామని,విద్యా, వైద్యం, ఉపాధి కార్యక్రమాలు చేస్తున్నామని,గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఉచిత కంటి శిబిరాలు హరితహరం వికలాంగులకు జైపూర్ ఫుట్ ను అందించడం జరిగుతుందని, మధ్యప్రదేశ్ రాష్ట్రం కేడర్ లో విదులు నిర్వహిస్తూ, జన్మభూమి పై సేవ చేయడం చాలా హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత,జీడి దేవెందర్,అందె కుమార్, మారముల్ల అంజి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# "గాంధీ చూపిన బాటలో నడవాలి" - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గాంధీ చూపిన బాటలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన స్మరించుకుంటూ బుధవారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అహింస, సత్యం, సహనం వంటి విలువలతో గాంధీజీ భారత స్వాతంత్ర్య పోరాటానికి మార్గనిర్దేశం చేశారనీ, అదే విలువలు నేటి సమాజానికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొంటూ, అణగారిన వర్గాలకు న్యాయం చేయాలన్నదే ఆయన ఆశయం అని గుర్తుచేశారు. శాంతి, అహింస, సత్యాగ్రహం వంటి పద్ధతుల్లో దేశ ప్రజలను నడిపిస్తూ మన దేశానికి



స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ గాంధీజీ ఆశయాలే బలంగా నిలిచాయని నామ గారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా గాంధీ బాటలోనే నడిచి తెలంగాణ కోసం దీర్ఘకాల పోరాటం చేశారన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన గ్రామ స్వరాజ్యం సాధన కోసం పని చేస్తూ, పల్లె ప్రగతి, గ్రామ పంచాయతీలుగా తండాల అభివృద్ధి వంటి చర్యల ద్వారా గాంధీ కలల్ని కార్యరూపంలోకి తీసుకొచ్చారని కొనియాడారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపగలిగిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మనమంతా గాంధీ ఆశయాలను సాధన దిశగా నడవాలన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**-చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి - మాజీ ఎంపీ నామ**

తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

విజయదశమి పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో విశిష్ట స్థానం కలిగి ఉందని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా మారాలని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను



దర్శించడం, శమీ వృక్షానికి పూజ చేయడం, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకోవడం వంటి సంప్రదాయాలను గుర్తు చేశారు. దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని, అలాయ్ బలాయ్ వంటి సంప్రదాయాల ద్వారా పరస్పర ప్రేమాభిమానాలు పంచుకోవడం ద్వారా ప్రజల మధ్య సామాజిక సమరస్యం మరింత బలపడుతుందన్నారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని కోరుకుంటూ, ఈ పండుగ ప్రతి ఒక్కరికీ విజయం, శుభఫలితాలను అందించాలని నామ ఆకాంక్షించారు.

# ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాలు

**-యువతలో జాతీయ భావం పెంపు**

తెలంగాణ పత్రిక మంచిర్యాల ఆర్సి, జితేందర్, ఆగస్టు 1:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) దాని 100వ వార్షికోత్సవం సందర్భంగా జన్నారం మండలంలో 'సేవా, సురక్ష, సంస్కృతి' అనే నినాదంతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సంఘ్ కార్యకర్తలు, స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ: ఈ కార్యక్రమం సందర్భంగా యువ స్వయంసేవకులు స్థానిక పాఠశాలల్లో మొక్కలు నాటారు. అంతేకాకుండా, గ్రామంలోని ప్రజలకు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తద్వారా సమాజానికి తమ



వంతు సేవ చేశారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు: జన్నారంలోని ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రదర్శించారు. సంఘ్ నాయకులు మాట్లాడుతూ, ఆరెస్సెస్ కేవలం ఒక సంస్థ కాదని, అది భారతదేశ సంస్కృతి, విలువలను పరిరక్షించే ఒక ఉద్యమమని పేర్కొన్నారు. జాతీయ భావం పెంపు: ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, ఐక్యత భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా నాయకులు వివరించారు.జన్నారం మండలంలో ఆరెస్సెస్ చేపట్టిన ఈ కార్యక్రమాలు స్థానికంగా యువతను ఆకర్షించాయని, వారికి దేశం పట్ల తమ బాధ్యతలను గుర్తు చేశాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. మీకు ఏదైనా నిర్దిష్టమైన వార్త కావాలంటే, దయచేసి మరింత సమాచారం అందించగలరు.

# అధిష్టానం ఆదేశిస్తే జెడ్పిటిసి బరీలో నేను సైతం అంటున్నా జనగం వెంకన్న

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆదేశిస్తే, గంగారం మండలం జడ్పీటీసీ అబ్యర్ధిగా బరిలో నేను సైతం పోటీ చేస్తానం టున్నా, గంగారం మండల బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జనగం వెంకన్న. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గాని, జైజవాన్, జైకిసాన్ నినాదంతో ముందుకు వెళ్తానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలోగాని, పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీ సత్తా చాటుతుందని అభిప్రాయ వ్యక్తం చేశారు. అందుకు అనుగుణంగా రాబోయే భవిషత్ తరాలకు బీజేపీ దేశం మొత్తం విస్తరీస్తుందని, బీజేపీ తప్ప వేరే పార్టీలు మనుగడలో ఉండవని, బీజేపీ తోనే దేశం శు భిక్షంగా ముందుకు సాగుతుందని, మాలాంటి



యువకులకు అవకాశం ఇవ్వాలని గంగారం మండలంకు రాక రాక రిజర్వేషన్ జనరల్ రావడంతో అవకాశం ఇవ్వాలని, బీజేపీ పార్టీలో దాదాపుగా 20 సంవత్సరాలుగా కష్టపడి పార్టీని బలోపేతం చేసి, మండల అధ్యక్షులుగా ఐదు సంవత్సరాలుగా సేవలు అందించిన్నాని అన్నారు. పది సంవత్సరాలు క్రియశీలా సభ్యునిగా పని చేసినానని, వేరు వేరు పార్టీలకు అవకాశం ఇచ్చినారని, ఒక్కసారి బీజేపీ పార్టీకి అవకాశం ఇస్తే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కానుకగా ఇద్దామని, మన వెనక పడ్డ మండలానికి అభివృద్ధి దిశగా పయనించే విదంగా పనిచేద్దామని, మండల ప్రజలు నన్ను ఒక్కసారి ఆశీర్వదించాలని, గంగారం మండల ప్రజలను, ఓటరు దేవుళ్లను వేడుకుంటున్నానని, గంగారం మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు జనగం వెంకన్న తెలిపారు.

# రఘునాథపాలెం మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**-దీప్లా నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 రఘునాథపాలెం)

మండల ప్రజలకు విజయదశమి (దసరా) శుభాకాంక్షలు ఈ సంవత్సరం మండల ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ దీప్లా నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



# పండగ రోజు సుక్క ముక్క ఎలా?

**-మద్యం, మాంసం దుకాణాలను మూసి వేయనున్నా ప్రభుత్వం**

**-పరేషాన్ లో మందు మాంసాహార ప్రియులు**

వాంకిడి, అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లో దసరా పండగ రాక తో సంబరాలు మొదలయ్యాయి. అయితే ఈసారి మాంసం, మద్యం ప్రియులకు నిరాశే ఎదురవుతుంది. గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2న ప్రభుత్వం మద్యం దుకాణాలను



మూసివేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు దసరా పండగ రావడంతో మందు బాబులకు చుక్క ,మాంసం విక్రయాల పై ఆంక్షలు విధించే అవకాశం ఉండడం తో ప్రజలు మద్యం, మాంసం లేకుండా పండగ ఎలా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి పండగ రోజు వేల కోట్లలో ఆదాయం వస్తుందని తెలిసినా ఈసారి నిబంధనలు కఠినంగా ఉండేలా కనిపిస్తోంది. అధికారుల నిర్ణయం కోసం మాంసాహార ,మందు ప్రియులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

## పొత్కపల్లి లో ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఓదెల

. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్,మై భారత్ పెద్దపల్లి జిల్లా మల్లికార్జున యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓదెల ఆధ్వ ర్యంలో జిల్లా పరిషత్ పొత్కపల్లి లో మంగళవారం బుధవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలను పోత్కపల్లి ఎస్సై రమేష్ గారు ముఖ్యఅ తిధిగా హాజరై ప్రారంభించారు. ముగింపు కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కర్ణాకర్ రెడ్డి గారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లా డుతూ యువ భారత్ క్రీడా పోటీలను వీటిని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, చెస్,400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను పెద్దపెల్లి కబడి అసోసియేషన్ సెక్రెటరీ జి కరుణాకర్ రెడ్డి గారు గెలుపొందిన యువకులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్,ఫిజికల్ డైరెక్టర్లు కే రాజేందర్ రెడ్డి కె ప్రశాంత్ .హరికిషన్ రెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## వరుసగా మెడికల్ సీట్ సాధించింన విద్యార్థి చందం రాజేష్

గొల్లపల్లి అక్టోబర్ 01తెలంగాణ పత్రిక

మెడికల్ సీట్లు సాధిస్తున్న గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు. గత సంవత్సరం మహేందర్ అనే విద్యార్థికి నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు రాగా ఈ సంవత్సరం, విద్యార్థి చందం రాజేష్ కి ఇటీవల జరిగిన మెడికల్ కౌన్సిలింగ్లో హైదరాబాద్ పటాన్చెరువు లోని టి ఆర్ ఆర్ ఎం ఐనోల్ మెడికల్ కళాశాలలో సీటు లభించింది. కళాశాలలో చదివిన ఆ విద్యార్థి నీ ప్రభుత్వ



జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య అధ్యాపక బృందం అభినందించారు. విద్యార్థి మాట్లాడుతూ గత సంవత్సరం కళాశాల ప్రిన్సిపాల్ సార్ ఇచ్చిన గైడెన్స్ లెక్చరర్లు అందించిన సహకారంతోనే నేను మెడికల్ సీటు సాధించానని అందుకని నేను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రుణపడి ఉంటానని విద్యార్థి తెలియజేశాడు. అంతేగాక ఏ విద్యార్థి అయినా లెక్చరర్ల సహకారం తల్లిదండ్రుల మద్దతు కష్టపడితే కచ్చితంగా సీటు సాధించవచ్చని విద్యార్థులు తెలియజేశారు.

# చిమ్మపూడి ఎంపీటీసీ రేసులో

**-కాముని రమేష్**

అక్టోబర్ 1 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామ వాస్తవ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కాముని రమేష్ చిమ్మాపూడి ఎంపీటీసీ బరిలో పోటీ చేయడానికి సిద్ధం అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ కోసం క్రియాశీలక పాత్ర పోషించి ఎంపీటీసీ బీసీ రిజర్వుడు కావడంతో కోటపాడు, చిమ్మపుడి గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ పార్టీలు సై అంటే సై డీ



అంటే డి అని ప్రత్యర్థులు అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రచారంలో దూసుకుపోవడానికి సిద్ధంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో కాముని రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఒక కార్యకర్తగా కష్టపడి అందరి మన్నలలు పొంది గ్రామాలలో ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి నిధులు రాబట్టడానికి అవకాశం ఉంది కాబట్టి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అండదండలతో గ్రామ అభివృద్ధి చేపడుతానని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

## గ్రామాల అభివృద్ధికి పెద్ద పేట



ముధోల్,01 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పెద్దపీట వేస్తున్నట్లు ముధోల్ మండల బీజేపీ అధ్యక్షులు కోరీ పోతన్న అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో రామారావు పటేల్ ఇచ్చిన హామీ మేరకు చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తుల చేయాలని మండలంలోని గన్నోర, రువ్వి, శెట్టిపల్లి చెరువులకు నిధులను మంజూరు చేయాలని కోరారు. దీంతో గౌరవ శాసనసభ్యులు రామారావు పటేల్ స్పందించి రూ .66 లక్షల నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపిటిసి దేవోజీ భూమేష్ , నాయకులు తాటి వార్ రమేష్, పట్టేపురం సతీష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోహన్ యాదవ్ తో పాటు తదితరులున్నారు.

## సీఎం. రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

-మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 1. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహాబూబాబాద్ జిల్లా, గూడూరు మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన, మంగ రజిత కు, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ సహకారంతో సీఎం. రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అవ్వగా, అట్టి చెక్కును వారి భర్త మంగ అశోక్ కు, గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్రె యాకయ్య లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదురు పురుషోత్తం, దాసరి లింగమూర్తి, బానోత్ శ్రీను, బానోత్ మన్న, పోతరాజు మల్లేష్, శ్రీరాముల కృష్ణ, శ్రీరాముల దేవేందర్, బానోత్ కిషన్, బానోత్ ప్రవీణ్, మహ్మద్ పాషా, మోత్కూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి



చిగురుమామిడి,అక్టోబర్ 01 (తెలంగాణ పత్రిక):

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామంలో 50 సంవత్సరాలు అనే మహిళ అనుమానాస్పద మృతి, బంధువుల కథనం ప్రకారం, మృతురాలి నక్క లచ్చవ్వ భర్త ,నక్క కొమురయ్య కథనం ప్రకారం , ఇల్లు రిపేర్ ఉండటంతో మేం భవనంలో ఉంటున్నామని, నా భార్య లచ్చవ్వ, కరీంనగర్ వెళ్లి సెల్ ఫోన్ కొనుకొని రమ్మనదనీ ,వెళ్లి మధ్యాహ్నం 2 గంటలకు వచ్చి ,నాయొక్క భార్య లచ్చవ్వ గురించి వెతికితే గ్రామంలో ఎక్కడ కనబడలేదని ,ఆయన అన్నారు. రాత్రి మళ్ళీ ఉదయం 3 గంటలకు తన సొంత ఇంటికి వచ్చి చూసేసరికి ఉరి వేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిందని ఆయన పోలీసులతో తెలిపాడు, భర్త , కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కేసు నమోదు చేస్తూ, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## శ్రీ శ్రీ దేవి నవరాత్రుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న

-సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

వీకే ఓ సి గుడిని సన్పర్శించి. రుద్రంపూర్ ఆటో యూనియన్ అలాగే, గౌతమ్ పూర్ 8 ఇంక్లైన్ కాలనీ, రామవరం సెవెన్ (7) నెం బజార్ నందు రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల పూజ కార్యక్రమాలకు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు, అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం లో అలాగే పూజా కార్యక్రమాలలో పాల్గొని, వారు మాట్లాడుతూ అందరికీ ముందుగా



ఈ విజయదశమి కార్మికులందరికి విజయాలు ఇవ్వాలని అమ్మవారిని కోరుకుంటూ అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కుల మతాలకు అతీతంగా జరుపు కునే ఈ పండగ మంచి వాతావరణంలో ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని, ఈ పండుగ యొక్క



ముఖ్య ఉద్దేశం చెడు పై మంచి ఎప్పటికీ విజయం సాధిస్తుందని ప్రతి ఒక్కరి నమ్మకం, అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి, యూనియన్ నాయకులు కాలనీవాసులు, భక్తులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజకు సహకరించిన కుల పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు

-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ

వరంగల్ జిల్లా అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన గౌడ కుల పెద్దలకు, గౌడ సంఘాల అధ్యక్షులకు, బీసీ నాయకులకు, గౌడ బంధువులందరికీ కమిటీ పక్షాన పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు.హన్మకొండ హంటర్ రోడ్డు లోని గౌడ



హాస్టల్ భవనంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రతిష్టాపన కోసం వచ్చిన గౌడ బాంధవులకు కృతజ్ఞతలు తెలిపేందుకు సమావేశం బుధవారం కమిటీ సమావేశం జరిగింది.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చరిత్ర బావి తరాలకు తెలియ చేసేందుకు గౌడ హాస్టల్ వద్ద విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.విగ్రహం ఏర్పాటు కోసం చేసిన భూమి పూజ కు వచ్చిన గౌడ బాంధవుల స్ఫూర్తి, అదే విదంగా సహాయ, సహకారాలు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం పూర్తయ్యే వరకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రతిష్టాపన కమిటీ

## వీణవంక జడ్పిటిసి బరిలో తెలంగాణ ఉద్యమ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 1( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల జడ్పిటిసిగా తెలంగాణ ఉద్యమ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ బరిలో ఉండేటట్టుసంకేతాలుకనబడుతున్నాయి. హుజురాబాద్ బై ఎలక్షన్ లో ఓటమి తర్వాత, సాధారణ ఎన్నికలకు దూరమై, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్వి అధ్యక్షులుగా కొనసాగుతూ, కెసిఆర్, కేటీఆర్ సూచన మేరకు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తూ, ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో నిర్బంధాలు చేసిన, ఎన్నో కేసులు నమోదు చేసిన లెక్కచేయకుండా, హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ ఉద్యమ పోరాటపటమను ఇప్పటికీ మరవకుండా, కెసిఆర్ అడుగుజాడల్లో, కేటీఆర్ కనుసన్నల్లో ఉంటూ విద్యార్థుల్లోకానికి దిక్సూచిగా ఉంటూ, కేసులను లెక్కచేయకుండా గ్రూప్ వన్



విద్యార్థులకు అండగా నిలుస్తూ, తెలంగాణ ఉద్యమ సమయం నుండి ఇప్పటివరకు కోర్టులు, పోలీస్ స్టేషన్లు తిరుగుతూ నిరుద్యోగ లోకానికి నీడగా నిలుస్తున్న ఆనాటి ఉద్యమ నేతకు వీణవంక మండల జెడ్పిటిసి బరిలో నిలిచి, కరీంనగర్ జిల్లా జెడ్పి చైర్ పర్సన్ పీఠాన్ని అధిరోహించేఅవకాశం ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసిన విద్యార్థి నేతలను జిల్లా పరిషత్ చైర్మన్ గా చేసేందుకు బి ఆర్ఎస్ ఆలోచిస్తూ, వీణవంక మండల జెడ్పిటిసి బరిలో గెల్లు శ్రీనివాస్ ను దింపి, జిల్లా చైర్ పర్సన్ బీసీ రిజర్వేషన్ రావడంతో గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను జడ్పీ చైర్ పర్సన్ చేసే అవకాశం ఉందని చెప్పవచ్చు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకులను కలుపుకొని, స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సిద్ధమవుతూ, హుజురాబాద్ నియోజకవర్గంలో వీణవంక మండల జడ్పిటిసి అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ నిలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## దేశంలో ప్రతిరోజు 40 వేల యూనిట్ల రక్తం అవసరం

-స్వచ్ఛంద రక్తదాతలకు సన్మానం

కామారెడ్డి ,అక్టోబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా అత్యవసర సమయంలో డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు ప్లేట్ లెట్స్ ను అందజేస్తున్న భిక్కనూర్ మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి,దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ లను సన్మానించి అభినందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిరోజు 40



వేలయూనిట్ల రక్తం అవసరం ఉంటుందని,ప్రతి సంవత్సరం 14 మిలియన్ యూనిట్ల రక్తము వివిధ చికిత్సల నిమిత్తమై అవసరమని ఈ రక్తాన్ని సకాలంలో అందుబాటులో ఉంచాలంటే యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.బద్దం నిశాంత్ రెడ్డి, లక్క బత్తిని రవికుమార్ లు నేటి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని ఆపదలో ఉన్న వారి కోసం సంవత్సరంలో నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి సకాలంలో ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ ప్రాణాలను కాపాడుతున్నారని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన సర్వేలో తెలియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,గంప ప్రసాద్ లు పాల్గొన్నారు

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, తుడుం జితేందర్, అక్టోబర్ 1:

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో ఒక స్వచ్ఛంద సంస్థ (తుడుం చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, పేదలు, మరియు నిస్సహాయులకు భోజనం అందించారు. ?సేవా స్ఫూర్తితో కార్యక్రమం:ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ తుడుం రాజలింగు మాట్లాడుతూ.... పెద్దలకు సేవ చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత పెద్దల పట్ల గౌరవం, ప్రేమను పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో పెద్దల అనుభవం,



జ్ఞానం చాలా విలువైంది అని, దానిని మనం గౌరవించాలని చెప్పారు. వృద్ధుల పట్ల గౌరవం: ఈ కార్యక్రమంలో వృద్ధులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం వారికి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమం కేవలం అన్నదానం మాత్రమే కాకుండా, పెద్దల పట్ల సమాజంలో ఉన్న గౌరవాన్ని చాటి చెప్పింది. వృద్ధులు తమ పట్ల చూపిన ప్రేమ, గౌరవానికి సంతోషం వ్యక్తం




చేశారు. ఈ కార్యక్రమం జన్నారం మండలంలోని ప్రజలకు ఒక మంచి ప్రేరణగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని సెక్రటరీ రిక్కజీ వనజ తెలిపారు.

# కాకరవాయి గ్రామములో మొదలైన ఎన్నికల వేడి

**-ఎంపీటీసీ బరిలో నేను సైతం...**
**-మున్నూరు కాపు (బీసీ) సామాజిక వర్గ నేత ఉప్పునూతల నాగేశ్వరరావు సతీమణి స్వాతి....**
(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండలం స్థానిక సంస్థల ఎన్నికలవేళ రాజకీయ వర్గాలలో ఎన్నికల హడావుడి మొదలు పెట్టినారు. కాకరవాయి గ్రామంలో ఎంపీటీసీ స్థానం బీసీ మహిళా కావడంతో బరిలో పలువురు ఆశావాహులు కాంగ్రెస్ పార్టీలో తమ వంతు ప్రయత్నాలు గట్టిగానే మొదలు పెట్టినారు. అదే కోవలకు చెందిన ఉప్పునూతల నాగేశ్వరరావు మున్నూరు కాపు ( బిసి)సామాజిక వర్గం కావడంతో తమ సతీమణి స్వాతిని ఎంపీటీసీ బరిలో నిలిపేయుచెనులో ఉన్నట్టు మనసులో మాటను చెప్పినారు. సుదీర్ఘంగా రాజకీయంలో చిన్ననాటి నుండే రాజకీయాలపై మక్కువతోటి సామాన్య కార్యకర్త స్థాయి నుండి పలు పదవులలో మమేకమై తలపండిన నాయకుల వద్ద పనిచేసిన అనుభవంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీలో 1994 నుండి మండల తెలుగు యువత ప్రెసిడెంట్ గా పని చేసిన అనుభవం ఉన్నది. తరువాత మండల పార్టీ సెక్రటరీగా చేసిన అనుభవం అనంతరం రాష్ట్రంలో నెలకొన్న రాష్ట్ర విభజన లో భాగంగా రెండు రాష్ట్రాలు విడిపోవడంతోటి అప్పుడున్న పార్టీ పరిస్థితిలో రిత్యా టీఆర్ఎస్ లో చేరి మండల ఉపాధ్యక్షులుగా అనుభవం దీనితోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్, టెలికం డైరెక్టర్గా చేసిన అనుభవం తరువాత ఆత్మా డైరెక్టర్గా చేసిన అనుభవం తో గత నాలుగేళ్ల క్రితం జరిగిన రాజకీయ పరిణామాల దృష్ట్యా తెలుగు దేశం పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మద్దినేని స్వర్ణకుమారికి ముఖ్య అనుచరుడుగా దగ్గరగా ఉంటూ జిల్లా రాజకీయాలలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు ఇదే క్రమంలో 2022 బేబీ మద్దినేని స్వర్ణకుమారి అనుచరుడుగా ఉంటూ స్వర్ణ కుమారి ఆదేశాల మేరకు పొంగులేటి పిలుపుమేరకు ఎన్నికలవేళ స్వర్ణకుమారితోపాటు తాను కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది . అంతటితో ఆగకుండా బేబీ స్వర్ణ కుమారి కి ముఖ్య అనుచరుడుగా ఉండటంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉప్పునూతల నాగేశ్వరరావు పైదృష్టిపడి ప్రస్తుతము ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియమించడం జరిగింది. అంతటితో ఆగకుండా మండల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీలో ప్రధాన భూమిక పోషిస్తూ పార్టీకి పార్టీ నిర్ణయాలకు కట్టుబడుతూ గ్రామంలో తన వంతు సహాయ సహకారాలతో ప్రజలకు చేరువై పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం నడుము కట్టినాడు ప్రస్తుత తరుణంలో రాజకీయంలో తన వంతు భూమిక పోషిస్తూ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని తపనతో గ్రామంలోని ప్రజల కోరిక మేరకు ఉన్న రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకారం పార్టీ నిర్ణయాలకు కట్టుబడుతూ గ్రామంలో యువకులని సమైక్యం చేస్తూ అధిష్టానం ఆదేశిస్తే ఉప్పునూతల నాగేశ్వరరావు సతీమణి, స్వాతి బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ కావడంతో అధిష్టానం ఆదేశిస్తే బరిలో ఎంపీటీసీ స్థానానికి పోటీ చేయడానికి తాను కూడా సిద్ధంగా ఉన్నట్లు అది కూడా అధిష్టానం ఆదేశిస్తేనే చేస్తానని తన మనసులోని మాటను వ్యక్తపరిచినారు.

## కోల్ ఇండియా కబడ్డీ పోటీలను సింగరేణి కొత్తగూడెం ఏరియా లో నిర్వహించడానికి పర్మిషన్ ఇచ్చిన

**-సింగరేణి సంస్థ సి.ఎన్.ఎండి శ్రీ ఎన్. బలరాం నాయక్**
**-వినతి పత్రం అందజేసిన, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్**
కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 1(తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి ఐ.ఆర్.ఎస్, డైరెక్టర్(పా)గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఆపరేషన్) సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ %ద% ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజు, ఇతర జీ.ఎం, లకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. కొత్తగూడెం ఏరియా ప్రారంభమైనప్పటినుండి ఇప్పటివరకు కూడా స్పోర్ట్స్ లో కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించలేదు కానీ ఇప్పుడు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలను నిర్వహించుటకు పర్మిషన్ ఇచ్చిన సింగరేణి యాజమాన్యానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మరియు క్రీడాకారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, కొత్తగూడెం ఏరియాలో ఉత్పత్తి ఉత్పాదకథలోనే కాకుండా స్పోర్ట్స్ లో కూడా సింగరేణి సంస్థను ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఎప్పటినుంచో ఉన్న కళ ఈ కలను నెరవేరేలా కోలిండియా కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియాకు రావడం వల్ల రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్(పాల లచ్చమ్మ) గ్రౌండ్ మహర్దశ పట్టే అవకాశం ఉంది, ముఖ్యంగా వాకింగ్ ట్రాక్, మరియు రన్నింగ్ ట్రాక్ అలాగే వెహికల్స్ పార్కింగ్ చేయడానికి స్థలం కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, కొత్తగూడెం ఏరియా క్రీడాకారులకు శుభ పరిణామం అని క్రీడాకారులందరూ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఇదే స్పూర్తితో కోల్ ఇండియా కబడ్డీ పోటీలలో విజయం సాధించి,కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించే అవకాశం కొత్తగూడెం ఏరియాకు రావడం అదృష్టంగా భావిస్తూ సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాం.

## గిరిజన ఇసుక సొసైటీలకు బోనస్ ప్రకటించడంలో ప్రభుత్వం విఫలం

**- ప్రభుత్వాలకు ఎన్నికల మీద ఉన్న హడావిడి గిరిజన కుటుంబాల పైన లేదా**
**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**
పినపాక,, అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక)



గిరిజనుల రూపురేఖలు మార్చడంలో గిరిజన సొసైటీలు ప్రముఖ పాత్ర వహిస్తాయని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం మాటల ద్వారా చూపించింది తప్ప బోనసులు ఇవ్వడంలో పూర్తిగా ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. బుధవారం పినపాక మండలం జానంపేటలో దడిగల వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు వెళ్లే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సొసైటీలో మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి గిరిజన సొసైటీలకు ఇంతవరకు కనీసం బోనస్ ప్రకటించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఒక ప్రాంతానికి మాత్రం కేటాయించి మరొక ప్రాంతానికి కేటాయించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రభుత్వాలకి తెలియాలన్నారు. గిరిజన జీవితాల్లో వెలుగులు తేవడం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రస్తుతమున్న ప్రభుత్వానికి ఎన్నికల మీద ఉన్న హడావిడి గిరిజన కుటుంబాల పైన లేదా అని ప్రశ్నించారు. తక్షణమే గిరిజనుల ఇసుక సొసైటీ లకు బోనస్ డబ్బులు విడుదల చేయాలన్నారు. అలాగే స్థానిక సంస్థ ఎన్నికలపై మాట్లాడుతూ ఎన్నికలకు పార్టీ సన్నద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఎన్నికల్లో పోటీ ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, కార్యదర్శివర్గ సభ్యులు మడివి రమేష్, కల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు






**-పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.**
**నవరాత్రి నిమజ్జన ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు**
**-9 సెక్టార్లు,4 క్లస్టర్లతో బందోబస్తు ప్రక్రియ.**
**-బందోబస్తు సిబ్బందికి సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ.**
**-దుర్గా నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు లేవు**
**-30 మంది మహిళ సిబ్బందితో బందోబస్తు, షీ టీం తో పర్యవేక్షణ.**
**ఆకతాయిల వేధింపులకు, అనుకోని అపాయాల సమయంలో మహిళలు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించవచ్చు.**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**
అక్టోబర్ 01(తెలంగాణ పత్రిక)

ఈరోజు మధ్యాహ్నం స్థానిక ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమంలో పాల్గొని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. మొదటగా జిల్లా ప్రజలందరికీ పోలీసు సిబ్బందికి రేపటి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈరోజు నిర్వహించే దుర్గా నవరాత్రి నిమర్జన ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 80 దుర్గా దేవి నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నట్లు, 200 మంది సిబ్బందితో జిల్లా పోలీస్ యంత్రాంగం 9 సెక్టార్లు, నాలుగు క్లస్టర్ విభజించి సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఉత్సవాలలో 30 మంది మహిళా పోలీసు సిబ్బందిచే, పటిష్టమైన షీ టీం బృందం చే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చును అని సూచించారు. ముఖ్యంగా నవరాత్రి నిమర్జన ఉత్సవాలలో డీజే లకు అనుమతులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి,పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ప్రేమ్ కుమార్, ప్రణయ్, కర్ర స్వామి, అంజమ్మ, పద్మ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా క్యాంపస్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక



పటాన్చెరు పట్నం మంజీరా క్యాంపస్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో 42వ దేవి శరన్నవరాత్రి ఉత్సవములు భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల పదవ రోజు అమ్మవారు మహిషాసురమర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. విజయదశమి సందర్భంగా గురువారం ఉదయం పార్వతి, రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకం, కుంకుమార్చన, ఆలయ సాంప్రదాయాల ప్రకారం సారం జెండా అవిష్కరణ, శమీపూజ, వాహన పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం దేవస్థానం ఆవరణలో రావణాసుర దహనం తో పాటు మరిన్ని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్యాశీస్సులు పొందాలని ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ స్వామి కోరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**-తెలియజేసిన, తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,కొప్పుల రమేష్**
కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక )



ఉమ్మడి ఖమ్మం జిల్లా, దసరా పర్వదినం ధర్మం చెడుపై విజయం సాధించిన శుభసంకేతం. ఈ విజయదశమి సందర్భంగా మీ కుటుంబాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షిస్తున్నాను.దీప్రతీ ఇంటిలో ఆనందం అలముకోవాలని, ప్రతీ మనసులో సంతోషం విరజిమ్మాలని కోరుకుంటున్నాను.

## కొల్లూరులో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 1 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిపూర్వక వాతావరణంలో కొనసాగుతున్నాయి. మాజీ కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత, స్థానిక ప్రముఖులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మయూరి రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నాం. గత 20 ఏళ్లుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యం అని తెలిపారు. ఉత్సవాల విజయవంతం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వృత్తి విద్యపై అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక /అక్టోబర్ 1/ అడవిదేవులపల్లి :




బొత్తలపాలెం తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా అడవిదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృత్తి విద్యపై పది రోజుల పాటు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ ప్రతేక శిక్షణలో విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందించడంలో సూత్రాలు,ల్యాబ్ వినియోగం ఏ మందులు దేనికి ఇవ్వాలో అనే వాటి మీద పరిజ్ఞానం వంటివి పాఠశాల సెలవుల్లో నేర్పించడం జరిగిందని మండల వైద్యాధికారి ఎండి అజార్ అహ్మద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని, రోగులకు ఎలా సహాయం చేయాలో నేర్చుకోగలుగుతారు.ఆసుపత్రి సిబ్బంది వారిచే అందించబడిన ఈ శిక్షణ కార్యక్రమం,దసరా సెలవుల సందర్భంగా మాత్రమే కాకుండా, ఇతర సెలవులలో కూడా నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పోల నరహరి,ఒకేషనల్ ట్రైనర్ పేరుపాక దుర్గ,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి వారికి పొన్నచెట్టు వాహన సేవ

బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) అక్టోబర్ 1



జగిత్యాల జిల్లాలోనీ ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం బీర్పూర్ లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పొన్నచెట్టు వాహన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు,భక్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్చారం మండలం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక/ కొల్చారం/



కొల్చారం మండల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ముదిరాజు సంగం అధ్యక్షుడు గడ్డమీద శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కొల్చారం మండలం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ ప్రజలందరూ చాలా సంతోషంగా దసరా పండుగ నిర్వహించుకోవాలని వారు తెలిపారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో విజయదశమి వేళ భక్తుల రద్దీ



వేములవాడ, అక్టోబర్, 01, తెలంగాణ పత్రిక.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. బతుకమ్మ, దసరా సెలవు దినాలు కావడంతో రాష్ట్రంలోనీ ఆయా ప్రాంతాల నుండి స్వామి వారి దర్శనానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గర్భాలయంలో అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఆలయ ఈ.వో రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి క్యూలైన్లలో దర్శనం కొరకు గంటల కొద్ది వేచి ఉన్న భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యేలా చర్యలు చేపట్టింది. ఒకానొక సమయంలో ఈ.వో నే భక్తులను ముందుకు వెళ్ళాలని సూచించి భక్తుల ఇబ్బందులు కలగకుండా చూసింది. అట్లాగే దర్శనం అనంతరం బయటకు వెళ్ళే దారి నుండి ఎవరు లోపలికి వెళ్లకుండా చూడాలని ఆలయ సిబ్బందితో పాటు ఎస్పీఎఫ్ సిబ్బందికి సూచించింది.

## ఇల్లంతకుంటలో ఘనంగా మహా చండీ యాగం



ఇల్లంతకుంట, అక్టోబర్ 1, తెలంగాణ పత్రిక

హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్ద అమ్మవారి తొమ్మిదో రోజు భక్తులకు శ్రీ చండీ పరమేశ్వరి అవతారంలో భక్తులకు దర్శన ఇచ్చింది. అనంతరం పురోహితులు రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా మహా చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని అధ్యక్షుడు నాగ సముద్రాల బాలకృష్ణ, అంతగిరి వినయ్, భవాని స్వాములు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

– ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ టౌన్,అక్టోబర్1(తెలంగాణ పత్రిక)



కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ , జమ్మి వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై బీసీ వెల్ఫేర్ అధికారిగా ఎంపిక కావడం అభినందనీయం

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి , అక్టోబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ఎస్సై లావణ్య గ్రూప్-1 ద్వారా బీసీ వెల్ఫేర్ అధికారిగా ఎంపిక కావడం అభినందనీయమని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్సై లావణ్య ఎస్పీని కలవగా ఆమెను ఎస్పీ సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఎస్సై లావణ్య ఎక్సైజ్ కానిస్టేబుల్ నుంచి గ్రూప్-1లో జిల్లా అధికారిగా నియామకం కావడం గొప్ప విషయమన్నారు. కష్టపడితే ఫలితం వస్తుందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. రామారెడ్డి ఎస్సై లావణ్య 2018లో ఎక్సైజ్ కానిస్టేబుల్గా ఎంపికయ్యారని, 2020లో సివిల్ ఎస్సైగా, 2025లో గ్రూప్-1లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పోస్టును సాధించడం ద్వారా అసాధారణ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. సిద్దిపేట జిల్లా చేబర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించి ఆసక్తితో విద్యను అభ్యసించారన్నారు. పోలీస్ ఉద్యోగంలో ఎదురయ్యే సమస్యలు, ఆటుపోట్లు, సమయ పరిమితులను అధిగమిస్తూ, లభించిన ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని గ్రూప్-1 ఉద్యోగాన్ని సాధించడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో ప్రొబెషనరీ పూర్తి చేసిన అనంతరం నస్రుల్లాబాద్ రామారెడ్డి ఎస్సైగా విధులు నిర్వహించారని తెలిపారు. పోలీసు విధులలో ఎలాంటి రిమార్కులు లేకుండా అనేక అవార్డులు, రివార్డులు అందుకున్నారన్నారు. భవిష్యత్తులో కూడా తన ప్రతిభతో మంచి పేరు సంపాదించి, ప్రజలకు సేవ చేస్తూ తనదైన ముద్ర వేసుకోవాలని ఆకాంక్షించారు.

# గిరిజన యువకుడికి ఘన సన్మానం: ఆసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఎంపిక

-లక్ష్య సాధనకు స్ఫూర్తిగా బానావత్ సంతోష్

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, తుడుం జితేందర్, అక్టోబర్1:



జన్నారం మండలం, హాస్టల్ తండాకు చెందిన బానావత్ సంతోష్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా ఎంపికైన సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయ, యువజన సంఘాల ఆధ్వర్యంలో అతనికి ఘనంగా సన్మానం చేసి, తమ హృదయపూర్వక ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక వ్యక్తి విజయం కాకుండా, సమాజంలోని ఎంతోమందికి ఒక ఆశాకిరణంగా నిలిచింది. సన్మానం ఒక సంస్కృతి: ఈ కార్యక్రమం ఒక సన్మానం మాత్రమే కాదు, ఒక గొప్ప సంస్కృతికి అద్దం పట్టింది. గ్రామ ఉపసర్పంచ్ తిరుపతి, ప్రముఖులు హరిలాల్, శ్రీకాంత్, కృష్ణ, లక్ష్మణ్, ధర్మం, పాండు, సుందర్, మరియు ఇతర గ్రామ పెద్దలు ఒకే వేదికపైకి వచ్చి, తమ తండా యువకుడిని గౌరవించారు. ఈ సంఘటన గ్రామంలోని ప్రజల మధ్య ఉన్న ఐక్యత, పరస్పర గౌరవాన్ని ప్రదర్శించింది. కష్టపడి చదివితే ప్రతిభకు గుర్తింపు ఉంటుందని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. సంతోష్ సందేశం: సన్మానం అందుకున్న బానావత్ సంతోష్ మాట్లాడుతూ, "ఈ విజయం నాది కాదు, నా గ్రామం, నా తండా, మరియు నా తల్లిదండ్రులది. నేను ఏజీపీగా ఎంపికైనప్పటికీ, నేను ఎప్పటికీ నా మూలాలను మర్చిపోను. అణగారిన వర్గాల వారికి, పేద ప్రజలకు న్యాయం అందించడమే నా జీవిత లక్ష్యం. యువత కేవలం కలను కనడం మాత్రమే కాదు, దానిని సాధించడానికి నిరంతరం శ్రమించాలి. పట్టుదల, కష్టపడే గుణం ఉంటే ఏదైనా సాధ్యమే" అని అన్నారు. ఆయన మాటలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ఈ కార్యక్రమం కేవలం ఒక వార్త కాదు, కష్టానికి ప్రతిఫలం ఉంటుందని, మరియు సమాజం అభివృద్ధిలో భాగస్వామిగా నిలవాలని అందరికీ ఒక స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చింది.



# ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

-పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.

-నవరాత్రి నిమజ్జన ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

-9 సెక్టార్లు,4 క్లస్టర్లతో బందోబస్తు ప్రక్రియ.

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




బందోబస్తు సిబ్బందికి సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ. దుర్గా నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు లేవు 30 మంది మహిళ సిబ్బందితో బందోబస్తు, షీ టీం తో పర్యవేక్షణ. ఆకతాయిల వేధింపులకు, అనుకోని అపాయాల సమయంలో మహిళలు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించవచ్చు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఈరోజు మధ్యాహ్నం స్థానిక ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమంలో పాల్గొని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. మొదటగా జిల్లా ప్రజలందరికీ పోలీసు సిబ్బందికి రేపటి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈరోజు నిర్వహించే దుర్గా నవరాత్రి నిమర్జన ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్లో పరిధిలో దాదాపు 80 దుర్గా దేవి నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నట్లు, 200 మంది సిబ్బందితో జిల్లా పోలీస్ యంత్రాంగం 9 సెక్టార్లు, నాలుగు క్లస్టర్ విభజించి సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఉత్సవాలలో 30 మంది మహిళా పోలీసు సిబ్బందిచే, పటిష్టమైన షీ టీం బృందం చే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చును అని సూచించారు. ముఖ్యంగా నవరాత్రి నిమర్జనం ఉత్సవాలలో డీజే లకు అనుమతులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి,పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ప్రేమ్ కుమార్, ప్రణయ్, కర్ర స్వామి, అంజమ్మ, పద్మ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా మాంసం విక్రయిస్తే చర్యలు తీసుకోండి

-సీ ఐ వీరప్రసాద్ కు వినయోగదారుల సంక్షేమ సంఘం వినతిపత్రం అందజేత



వేములవాడ, అక్టోబర్, 01, తెలంగాణ పత్రిక.

గాంధీ జయంతి, దసరా పండుగ ఒకే రోజు రావడంతో మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్ లు కోళ్లను, గొర్లను కొస్తే చర్యలు తీసుకోవాలని కోరుతూ వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. సిఐ వీరప్రసాద్ సానుకూలంగా స్పందించి గాంధీ జయంతి రోజున ఎవరు అక్రమంగా మాంసం విక్రాయాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, ఉపాధ్యక్షులు సయ్యద్ షబ్బీర్, కోశాధికారి నందగిరి చంద్రశేఖర్, లీగల్ అడ్వైజర్ మారుపాక నాగార్జున, కార్యవర్గ సభ్యులు గుడిసె ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబరు 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం దుర్గారం గ్రామ పంచాయతీ పరిధిలో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సూచనలతో, స్థానిక సంస్థల ఎన్నికలపై మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ చారి, మాజీ వైస్ ఎంపీపీ జంపన్న ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం. దుర్గారం గ్రామం లో నిర్వహించారు. అలాగే ప్రభుత్వ పథకాలు కొత్త రేషన్ కార్డు, సన్నాబియ్యం,42/.బిసి రిజర్వేషన్, 2లక్షల రుణమాఫీ మరన్ని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.